



# విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 25-12-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 84 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## తెలుగువారి గొప్పదనాన్ని మరింత పెంచాలి

### - సీజేఐ జస్టిస్ ఎన్‌వీ రమణ



పొన్నవరం: పుట్టిన ఊరు, కన్నతల్లి, మాతృభాషను ఎప్పటికీ మరిచిపోలేమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ ఎన్‌వీ రమణ అన్నారు. తన ఉన్నతికి కుటుంబసభ్యుల సహకారం ఎంతో ఉందని చెప్పారు. సీజేఐ స్వగ్రామం పొన్నవరంలో గ్రామస్థులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో ఆయన మాట్లాడారు. పొన్నవరంతో తనకు ప్రత్యేక అనుబంధ ముందన్నారు. పొన్నవరం, కంచికచర్లలో తన ప్రాథమిక విద్యాభ్యాసం జరిగిందని.. చిన్నప్పుడు ఉపాధ్యాయులు తనను ఎంతో ప్రేమగా చూసేవారని గుర్తు చేసుకున్నారు. గ్రామంలోని రోడ్లు, పొలాలు, చెరువులు తనకు ఇంకా గుర్తున్నాయన్నారు.

అన్ని సమస్యల పరిష్కారానికి ఐకమత్యమే ఔషధమని, తెలుగువారి గొప్పదనం మరింత పెంచేలా మనం ప్రవర్తించాలని జస్టిస్ ఎన్‌వీ రమణ సూచించారు. తెలుగువారి గొప్పదనం గురించి దిల్లీలో అనేక మంది చెబుతారని.. తమ రాష్ట్రాల్లోని ప్రముఖ కట్టడాలను తెలుగువాళ్లే నిర్మించారని చెప్తుంటారన్నారు. తెలుగు జాతికి సరైన గుర్తింపు లేదనే ఆవేదన తనలోనూ ఉందని.. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలు, చైతన్యాన్ని పటిష్ట పరుచుకోవాలన్నారు. కరోనా కష్టకాలంలో వ్యాక్సిన్‌ను తయారు చేసిన భారత్ బయోటెక్ సీఎండీ డాక్టర్ కృష్ణ ఎల్ల, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సుచిత్రా ఎల్లా తెలుగువాళ్లు కావడం గర్వించదగ్గ విషయమని చెప్పారు. రైతులు కూడా కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని.. వారికి గిట్టుబాటు

తరువాయి 2లో..

# పులివెందులలో 323 ఎకరాల్లో జగనన్న కాలనీ

## ప్రభుత్వం ఒక్కో ఇంటిపై రూ. 6 లక్షలు ఖర్చు పెడుతోంది

## పులివెందులలో 'ఆదిత్య బిర్లా ఫ్యాషన్'కి సీఎం జగన్ శంకుస్థాపన







వైఎస్సార్ కడప: మూడు రోజుల కడప జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం పులివెందుల నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. పులివెందులలో 323 ఎకరాల్లో జగనన్న కాలనీ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఒక్కో ఇంటి పట్టా విలువ కనీసం రూ. 2 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. రూ. 147 కోట్లతో జగనన్న కాలనీ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. జగనన్న కాలనీలో 8042 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు సీఎం జగన్ తెలిపారు. ప్రభుత్వం ఒక్కో ఇంటిపై రూ. 6 లక్షలు ఖర్చు పెడుతోందని పేర్కొన్నారు. కోర్టు కేసుల కారణంగా కార్యక్రమం ఆలస్యమయిందన్నారు. జగనన్న కాలనీలో అన్ని రకాల మౌలిక సదుపాయల అభివృద్ధి చేపట్టినట్లు తెలిపారు. జగనన్న కాలనీకి సమీపంలోనే ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు, నివాస ప్రాంతాలకు సమీపంలోనే ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. నియోజక వర్గంలో ఆక్వాహబ్ సహా అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పులివెందులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌కు రూ. 100 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పులివెందులలో రూ. 65 కోట్లతో

తరువాయి 2లో..

# వ్యవసాయరంగంలో ఏపి టాప్

- సీఎం జగన్ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నారు.
- వాణిజ్య ఎగుమతుల వృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక
- ఒమిక్రాన్ వ్యాప్తి నేపధ్యంలో రాష్ట్రంలో కోవిడ్ వ్యాక్షినేషన్ వేగవంతం
- రాష్ట్రంలో 97.28% మందికి కోవిడ్ మెదటి డోస్
- రాష్ట్రంలో పెరిగిన భూగర్భ జలమట్టం, ఫలించిన జలసంరక్షణ చర్యలు
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వ్యవసాయ రంగ వృద్ధి రేటు విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని వ్యవసాయ రంగంలో వృద్ధి రేటు దేశవ్యాప్తంగా 4.8% ఉంటే ఏపిలో 9.3% ఉందని రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి పేర్కోన్నారు. శక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్టంలో వ్యవసాయ రంగానికి ఇచ్చిన ప్రాధాన్యత ఫలితంగానే ఇది సాధ్యపడిందని అన్నారు. రెండున్నేంళ్లలో రూ 90000 కోట్లు ప్రభుత్వం రైతులు ఖాతాల్లో జమచేసిందని అన్నారు. వాణిజ్య ఎగుమతుల వృద్ధి కోసం జిల్లాల మధ్య పోటీ పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందని అన్నారు. దేశంలో అత్యదికంగా ఎగుమతులు చేస్తున్న 50 జిల్లాల్లో రాష్ట్రం నుంచి టాప్ 20లో చోటు సంపాదించిన విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల తరహాలో అన్ని జిల్లాలు ఎదగాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిపారు. కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ వ్యాప్తి నేపద్యంలో రాష్టంలో

తరువాయి 2లో..

## నగరంలోని సినిమా థియేటర్ల

# ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) సినిమా థియేటర్లలో ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకే టికేట్లను విక్రయించాలని, నిబంధనలను పాటించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున స్పష్టం చేశారు.శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ జిల్లా లోని సినిమా హాళ్లలో ఆన్ లైన్ టికేట్ల విక్రయాలు,రేట్లు, పరిశుభ్రత మెదలైన వాటిని పరిశిలించారు. ప్రేక్షకులతో చర్చిస్తూ ఆన్ లైన్ టికేట్లవిధానంపై వారి స్పంధన అడిగి తెలుసుకున్నారు. పలువురు ప్రేక్షకులు స్పందిస్తూ ఈ విధానము బాగుందని కితాబు నిచ్చారు. జగధాంబథియేటర్లలో 3డి స్కృన్ కు అధికంగా వసూలు చేయండం గమనించిన కలెక్టర్ నోటిసులు జారి చేశారు.తదుపరి మేలోడి థియేటర్ తనిఖీలు చేశారు. ప్రభుత్వం నిర్దేశంచిన రేట్లకే టికేట్లు విక్రయం జరగాలన్నారు. జిల్లాలో ఇప్పటికే చాలా థియేటర్లలో రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించారని, మిగిలిన వాటిని ఈ రోజు తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. నిబంధనలు పాటించని,లైసేన్స్ లు

తరువాయి 2లో..

# సంక్రాంతికి 1266 ప్రత్యేక బస్సులు...

## - 50శాతం అదనపు ఛార్జీలు

అమరావతి: సంక్రాంతి పండుగకు రద్దీ దృష్ట్యా ఏపీఎస్ ఆర్టీసీ పలు ప్రాంతాలకు 1266 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. విజయవాడ నుంచి పలు ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాలకు బస్సులను ఏర్పాటు చేశారు. జనవరి 7 నుంచి 17 వరకు ప్రత్యేక బస్సులు నడుస్తాయి. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు 362 ప్రత్యేక బస్సులు, బెంగళూరుకు 14, చెన్నైకు 20 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. విజయవాడ నుంచి విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరానికి 390 బస్సులు, విజయవాడ- రాజమహేంద్రవరం

తరువాయి 2లో..




# స్థాయి సంఘంలో పలు అంశాలకు ఆమోదం





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం శుక్రవారం స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జరిగింది. స్థాయు సంఘం అజెండాలో మొత్తం 58 అంశాలు పొందుపరిచారు. 58 అంశాలులో 53 అంశాలు స్థాయి సంఘ సభ్యులు ఆమోదం తెలుపగా 5 అంశాలు వాయుదా వేశామని చైర్ పర్సన్ తెలిపారు. అందులో 4వ జోన్ లోని సూర్యభాగ్ పరిదిలో ఉన్న 35దుకాణాలుకు సంబంధించిన 11వ అంశం, 6వ జోన్ 68వ వార్డు మింది లోని దుకాణాల నెంబర్లు 1, 2, 3 సంబంధించిన 14, 15, 16వ అంశాలు, 8వ

తరువాయి 2లో..

# అన్నూర్ ప్లే స్కూల్ లో క్రిస్మస్ వేడుకలు...



కంచరపాలెం (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 53 వ వార్డు పరిధి పార్వతీ నగర్ వద్ద నున్న అన్నూర్ ప్లే స్కూల్ లో శుక్రవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శాంతక్లాజ్, దేవ దూతల వేష ధారణలో కనువిందు చేశారు. వేడుకల్లో బాగంగా కేక్ కట్ చేసి చిన్నారులకు అందజేశారు. చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ షేక్ ఫరీద్, ప్రిన్సఫల్ షహరత్ బీబీ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు చంద్రంపాలెం విద్యార్థులు



మధురవాడ (విజయభాను న్యూస్) : కృష్ణాజిల్లా గన్నవరం లో జరగనున్న రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు చంద్రంపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ రాము తెలిపారు. ఈనెల 21న విశాఖ జిల్లా ఏయూ గ్రౌండ్ లో జరిగిన ఎంపికల్లో ఎనిమిది మంది విద్యార్థులు సబ్ జూనియర్ కేటగిరిలో పాల్గొనగా అందులో ఐదుగురు విద్యార్థులు ఈ నెల 24 నుంచి జరగబోయే రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. వారిని ప్రధానోపాధ్యాయులు రాజబాబు, జయప్రద స్కూల్ కమిటీ చైర్పర్సన్ మీనా, కో ఆప్షన్ సభ్యులు, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు అభినందించారు.

# కోటి రూపాయల గంజాయిని స్వాధీనం చేసుకున్న మాడుగుల పోలీసులు



వి మాడుగుల (విజయభాను న్యూస్) : మాడుగుల మండలం లోని గరికి బంధ పోలీస్ చెక్ పోస్ట్ వద్ద గురువారం రాత్రి కోటి రూపాయల విలువ చేసే 500 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పి రామారావు తెలిపారు. ఒరిస్సాకు చెందిన బోలో రా జీపులో 20 గోని సంచులులో 500 కిలోల గంజాయి తో పాటు, రెండు పల్సర్ బైకులు, ముంచింగి పుట్టు ప్రాంతానికి చెందిన ముగ్గురు ముద్దాయిలను, మూడు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని, చోడవరం సీఐ మొహమ్మద్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి పూర్తి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు.

# మాడుగుల లో ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్లు



వి మాడుగుల విజయ భానున్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మాడుగులలో గురువారం 42 క్వింటాలు ధాన్యాన్ని గ్రామానికి చెందిన బాదం జయమ్మ, మామిడి వెంకట్రావు అనే రైతుల వద్దనుండి మొదటిసారిగా కొనుగోలు చేసినట్లు మాడుగుల పిఎసిఎస్ అధ్యక్షులు పెరుమాళ్ళ వెంకటరావు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వాసుదేవరావు మాట్లాడుతూ 25 37 రకానికి చెందిన ఆర్.జి.ఎల్ ధాన్యాన్ని క్వింటా 19 40 రూపాయల చొప్పున కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అలాగే ఏ గ్రేడ్ ధాన్యానికి 19 60/-ధర చెల్లించడం జరుగుతుందన్నారు.

# సచివాలయంలోని కార్యదర్శులు అందరూ ఒక యూనిటీగా పనిచేయాలి

*- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ*

విశాఖపట్నం (విజయభాను న్యూస్): సచివాలయంలోని కార్యదర్శులు అందరూ ఒక యూనిట్ గా పనిచేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం ఆయన 5వ జోన్ ఏరియా సచివాలయం నెంబర్లు 1086335, 345, 346, 351లోని హరిజన వీధి, పల్లవీధి, శ్రీహరిపురం, సచివాలయాలను సందర్శించి కార్యదర్శుల బయోమెట్రిక్ హాజరు, మూమెంట్ రిజిస్టర్, డైరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్యదర్శులందరూ స్వచ్ఛ సర్వేక్షన్-2022 గూర్చి క్షుణ్ణంగా తెలుసుకొని ఉండాలని స్వచ్ఛ సర్వేక్షణ ప్రజల భాగస్వామ్యం, సహకారం, అవసరం ఉన్నందున వారితో అవగాహన కల్పించాలని ఆదేశించారు.





# బేతనిలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు





మధురవాడ (విజయభాను న్యూస్): ప్రజలకు ప్రేమను పంచడంలో లవ్ ఎన్ కేర్ మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ పి యేసుపాదం ముందుంటారని ఎ యూ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి కొనియాడారు. మహా విశాఖ,జోన్ 2 పరిధి 6 వ వార్డు పీఎం పాలెం బేతని ప్రాంగణంలో క్రిస్టమస్ వేడుకలను అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ సుబ్రమ్మ, ఎ యూ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. కార్యాక్రమంలో ముందుగు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అక్కటుకున్నాయి అనంతరం లవ్ ఎన్ కేర్ మినిస్ట్రీస్ అధినేత ఏసుపాదం మాట్లాడుతూ ఎన్ని దేశాలు తిరిగిన నేను భారతీయుడిని అని చెప్పుకోవడానికి చాల గర్వంగా ఉందన్నారు.

అలాగే మా అమ్మ చనిపోయినట్లు మరొకరు చనిపోకూడదని ఒక హాస్పిటల్ పీఎం పాలెం లో కట్టించాలన్నది నాకోరికని అయన అన్నారు. ఈ సందర్భంగా పేదలకు చీరలు, వికలాంగులకు ట్రై సైకిళ్ళు అలాగే వివిధ విభాగాల్లో తర్ఫీదు పొందినవారికి సర్టిఫికెట్లు ముఖ్యఅతిదుల చేతులమీదుగా అందజేసి అనంతరం కాండిల్స్ వెలిగించి క్రిస్మస్ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మోనికా యేసుపాదం, బేతని సంస్థల కార్యదర్శి సునీల్, బేతని స్కూల్ ప్రిన్సిపాల్ సునీత, లీడర్ పేపర్ అధినేత రమణ మూర్తి, స్టీఫెన్, రోసిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**మొదటి పేజీ తరువాయి**

# పులివెందులలో 323 ఎకరాల్లో జగనన్న కాలనీ

సమగ్రనీటి పథకం, నియోజకవర్గంలో ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా అందించనున్నట్లు చెప్పారు. ప్రతి మండలానికి మర్కెటింగ్ గిడ్డంగి నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

చినీ రైతుల కోసం 6వేల టన్నుల నిల్వ చేసే పెద్ద షెడ్డూ ఏర్పాటు, పెద్దముడియం, కాశీనాయన పోలీసుస్టేషన్లు ప్రారంభం

రూ.34 కోట్లతో కొత్త బస్‌స్టేషన్ ఏర్పాటు, పులివెందులలో శిల్పారామం అభివృద్ధికి రూ.13 కోట్లు రూ.18 కోట్లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం, రూ.44 కోట్లతో పార్క్ ఏర్పాటు, 2023 నాటికి గండి వీరాంజనేయ ఆలయం పునర్నిర్మాణం మార్కెట్ యార్డులో రూ.10.5 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు

**పులివెందులలో 'ఆదిత్య బిర్లా ఫ్యాషన్'కి సీఎం జగన్ శంకుస్థాపన**

కడప జిల్లా పులివెందులలో ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రీటైల్ లిమిటెడ్ కంపెనీకి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. పులివెందుల పారిశ్రామికవాడలో రూ.110 కోట్లతో ఈ కంపెనీ ఏర్పాటవుతోందన్నారు. ఈ కంపెనీ ఏర్పాటుతో తొలి దశలో 2వేలకు పైగా ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. కంపెనీ ఏర్పాటయ్యాక ఉద్యోగావకాశాలు మరిన్ని పెరుగుతాయన్నారు. పరిశ్రమలకు కావాల్సిన వారికి నైపుణ్యాభివృద్ధి కళాశాలలో శిక్షణ కల్పిస్తామన్నారు. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ఆదిత్య బిర్లా గ్రూపు కూడా ఉందని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్న పారిశ్రామికవేత్తలకు సీఎం కృతజ్ఞతలు చెప్పారు.

**వైఎస్ ఘాట్ వద్ద నివాళులు**

కడప జిల్లా పర్యటనలో భాగంగా సీఎం జగన్ తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళు లర్పించారు. ఇడుపులపాయలోని వైఎస్ ఘాట్‌ని సందర్శించారు. సీఎం వెంట ఎంపీ అవినాశ్ రెడ్డి, మంత్రులు సురేష్, అంజాద్ బాషా సహా పలువురు వైకాపా నేతలు ఉన్నారు.

# వ్యవసాయరంగంలో ఏపి టాప్

ోవిడ్ వ్యాక్సినేషన్ ను ప్రభుత్వం వేగవంతం చేసిందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 18 ఏళ్ళు పైబడిన వారిలో 98.28% మెదటి డోసు టీకా పూర్తయ్యిందని అన్నారు. 70.51% మందికి రెండు డోసులు వ్యాక్సినేషన్ పూర్తయ్యిందని అన్నారు. ఒమిక్రాన్ వ్యాప్తి నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, వైరస్ వ్యాప్తి నిరోధానికి ముందస్తు చర్యలు చేపడుతోందని అన్నారు. వరుణిడి కరుణ, ప్రభుత్వం జల సంరక్షణ చర్యలతో రాష్ట్రంలో పాతాల గంగ పెల్లుబుకుతోందని అన్నారు. బూగర్భ జలమట్టం సగటున 9.29 మీటర్ల నుంచి 5.78 మీటర్లకు రావడం శుభపరిణామమని అన్నారు. ఈ స్థాయిలో భూగర్భ జలాలు పెరగడం గడిచిన 30 ఏళ్లలో ఇదే మెదటిసారి అని అన్నారు. రబీలో 24 లక్షల ఎకరాల్లో పంటలు పండిస్తున్నారని, రైతన్నలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తోడుగా ఉంటుందని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు.

# తెలుగువారి గొప్పదనాన్ని మరింత పెంచాలి

ధరలేకపోవడం, భూములకు సంబంధించిన సమస్యలూ ఉన్నాయన్నారు. తెలుగువాడిగా భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో తాను ఉన్నానంటే ప్రజలందరి అభిమానం, ఆశీస్సులతోనేనని.. దీన్ని మర్చిపోనని చెప్పారు. ఎంత ఎదిగినా మాతృభూమిని మర్చిపోలేదన్నారు. తెలుగు ప్రజలు గర్వపడేలా.. తెలుగు జాతి కీర్తిని, ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని చాటిచెప్పేలా ప్రవర్తిస్తానన్నారు. దీనికి భిన్నంగా ప్రవర్తించబోనని మాటిస్తున్నట్లు చెప్పారు.

# స్థాయి సంఘంలో పలు అంశాలకు ఆమోదం

జోన్ కు సంబంధించి యల్లపువానిపాలెంలోని నారాయణ చేపల చెరువుకు సంబందించి 18వ అంశం వాయుదా వేయడమైనదని చైర్ పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలోని అదనపు కమిషనర్ (ఇంచార్జ్) / జె.డి.(అమ్రిత్) విజయ భారతి, డి.సి.(రెవెన్యూ) నల్లనయ్య, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, జోనల్ కమిషనర్లు, పర్యవేక్షక ఇంజినీరు గణేష్ బాబు, ఇతర ఇంజినీరింగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి 1266 ప్రత్యేక బస్సులు...

మధ్య 360 బస్సులు ఏర్పాటు చేశారు. ఇతర ప్రాంతాలకు 120 బస్సులు నడుస్తాయని తెలిపారు. ప్రత్యేక బస్సుల్లో 50శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయనున్నట్టు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. ప్రత్యేక బస్సుల్లో ముందస్తుగా టికెట్ రిజర్వేషన్ చేసుకునే అవకాశం కల్పించినట్టు చెప్పారు. ప్రయాణికులు ఏపీఎస్ఆర్టీసీ ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసుకోవాలని అధికారులు కోరారు.

# నగరంలోని సినిమా ధియేటర్లను ఆకస్మికంగా తనిఖీ

పునరుద్దరణ కాని దియేటర్లపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలలో విశాఖపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి పెంచల కిషోర్, మహరాణి పేట తహసిల్దార్ పాల్ కిరణ్ పాల్గొన్నారు.

# యువత స్వాతంత్ర్య సమర యోధులను స్పూర్తిగా తీసుకోవాలి



గాజువాక (విజయభాను న్యూస్) : యువత స్వాతంత్ర్య సమర యోధులను , దేశ నాయకులను ఆదర్శంగా తీసుకొని, దేశాభివృద్ధికి కృషి చెయ్యాలని ఇండియన్ మార్రిటైమ్ యూనివర్శిటి విశాఖపట్నం క్యాంపస్ డైరెక్టర్ ఆర్య కేశవ్ దేవ్ అన్నారు . స్థానిక సబ్బవరం పోలీస్ స్టేషన్ వద్ద ఇండియన్ మార్రిటైమ్ యూనివర్శిటీ విశాఖపట్నం క్యాంపస్ ఆద్వర్యం లో శుక్రవారం "ఆజాదీ కా అమృత మహోత్సవ " కార్యక్రమం పై ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ - స్వతంత్రం వచ్చిన గత 75 సంవత్సరాలుగా దేశం సాధించిన ప్రగతి పై విద్యార్థులు , ఉద్యోగులు తయారు చేసిన బెనర్లు ఉత్తీ జ భరితంగా ఉన్నాయని అన్నారు. యువత సామాన్య ప్రజానీకానికి భారత దేశం సాధిస్తున్న ప్రగతి గురించి తెలియజేయాలని కోరారు. అనంతరం ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి చోడవరం రోడ్డు జంక్షన్ వరకు సాగి, తిరిగి యుటర్న లో ప్రభుత్వ జూనియర్ కళాశాల చేరుకొంది . ర్యాలీ పొడవునా విద్యార్థులు "భారత్ మాతా కీ జై', 'ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్" "వందేమాతరం " అంటు నినాదాలు చేస్తూ బానర్లను ప్రదర్శిస్తూ పలువురి ని ఉత్తేజపరిచారు. ర్యాలీ అనంతరం ప్రభుత్వ జూనియర్ కలాశాలలో ముగింపు సమాశేశం జరిగింది. ఈ సమావేశంలో ఇంట ర్మీడియట్ చదిన విద్యార్థులు పాల్గొని వివిధ చిత్ర పటాలను, బెనర్లను ఆసక్తి తో తిలకించారు . ఇ. ఎం. యు. విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యార్థులకు దేశం సాధించిన ప్రగతి పై అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమంలో ఐ .ఎం. యు.విశాఖ క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య కేశవ్ దేవ్ తో పాటు వి.వి.శివకుమార్, అర్జున రావు , నాయుడు, అధ్యాపకులు , సిబ్బంది , విద్యార్థులు , జాతీయ పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మీ, మరియప్పన్ శివకుమార్, ప్రభుత్వ జనియర్ కళాశాల ప్రిన్సిపాల్ - " మురళీధర్, అద్యాపకులు " మూర్తి , రమణ , పెద్ద సంఖ్యలో ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు . ర్యాలీలో పాల్గొన్న వారికి సర్కిల్ ఇన్ స్పెక్టర్ శేఖర్ అభినందనలు తెలిపారు.

# టీచర్స్ హెల్ప్ గ్రూప్ ఆర్థిక సహాయం



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : టీచర్స్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో తగరపువలస బంగ్లా మెట్టకు చెందిన అనూష అనే జూడో ప్లేయర్ కు టీచర్ష్ హెల్ప్ గ్రూప్ సభ్యులు సహాయంతో (స్పోర్ట్స్ మీట్ అటెండ్ అవ్వడానికి రెండువైపులా ట్రైన్ టికెట్లు ఫుడ్ కొరకు ) రెండు వేల రూపాయల నగదు మరియు రెండు వేల రూపాయలు విలువ చేసిన స్పోర్ట్స్ జెర్సీలను ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు .ఈ కార్యక్రమంలో చప్పా అమర్నాథ్, టీచర్స్ హెల్ప్ వ్యవస్థాపక అధ్యక్షులు మరగడ రామకృష్ణ గరువు శ్యామలాంబ , గౌతమ్ సాయి హాజర య్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవు తున్న అనూషకు టీచర్ష్ హెల్ప్ గ్రూప్ తరపున శు భాభివందనాలు తెలియజేసారు.ఇదే స్ఫూర్తితో జాతీయ స్థాయిలో జూడో పోటీలకు ఎంపికవ్వాలని వారు ఆశించారు.

# సీపీఐ 97వ ఆవిర్భావ దినోత్సవం



పతాకావిష్కరణ చేస్తున్న దృశ్యం

కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం నడింపాలెం, శరభన్నపాలెంలో సిపిఐ పార్టీ 97వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పతాకావిష్కరణ జరిగింది. ముందుగా నడింపాలెం కూడలిలో అల్లూరి సీతారామరాజు గాం గంటందొర, మల్లు దొర విగ్రహాలకు సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ నివాళ్లు అర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బాలేపల్లి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 97 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు విధిగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎండగట్టాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలనే ప్రతి కార్యకర్త కష్టించి పని చేయాలనే తెలిపారు. ఈ నెల 26న కొయ్యూరులో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులు విధిగా హాజరు కావాలని కోరారు. అనంతరం శరభన్నపాలెంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు, మాజీ ఎంపిటిసి సుమర్ల రామారావు, మాజీ సర్పంచ్‌లు కూడా కొండమ్మ, కుడుముల రాజు, ఇరవాడ రాజు, దేవరాపల్లి మహేంద్ర, సోమల నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం ఏఎస్‌డబ్ల్యూఓ గా మొల్ల శ్యామల

## సత్కరించిన ఇన్చార్జి ఎస్ డబ్ల్యూ ఓ బాబురావు, స్థానిక హెచ్‌డబ్ల్యూఓ లు



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) (విజయభాను న్యూస్): గతకొన్ని సంవత్సరాల తర్వాత నర్సీపట్నం సహయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణిగా ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన శ్యామల ను నియమించారు. శుక్రవారం ఆమె స్థానిక ఇన్చార్జి ఏయస్‌డబ్ల్యూఓ అడిదెల బాబు రావు నుంచి చార్జి తీసు కున్నారు. నర్సీపట్నంలో చాలా కాలం తర్వాత ప్రప్రధ మంగా డైరెక్టుగా ఏ ఎస్ డబ్ల్యూ ఓ పోస్ట్ ను బర్తీ ఇదే ప్రథమమని చెప్ప వచ్చును. గతంలో రెండు పర్యా యాలు కూడా ఇద్దరు, ముగ్గురు ఇన్చార్జ్ లుగానే వ్యవహరించారు. ప్రస్తుతం శ్యామల నేరుగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుండి ఏ యస్ డబ్ల్యూ ఓ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆమెకు స్థానికంగా ఉన్న వసతిగృహ సంక్షేమ అధికారులంతా సాదర స్వాగతం తెలిపారు. పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వసతిగృహ సంక్షేమ అధికారి అప్పారావు, నాగమల్లేశ్వరి, (రామసత్యన్నారాయణ) రాము, శివ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విద్య, వైద్యం, ఉపాధి ఉద్యోగాల కల్పనలో

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ



గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

గొలుగొండ (విజయభానున్యూస్) : ప్రభుత్వ విద్య, వైద్యం, ఉపాధి ఉద్యోగాల కల్పనలో బిజెపి, వైసిపి విఫలమయ్యాయని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.రాధాకృష్ణ ఆరోపించారు. శుక్రవారం గొలుగొండ మండలం కేడిపేటలో అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)16వ జాతీయ మహాసభలు గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని, అధిక ధరలతో బాధపడుతున్న ప్రజలపై పన్నుల భారం తగ్గిస్తానని నమ్మించి అధికారంలోకి వచ్చిన మోదీ ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపోయారన్నారు.

వాళ్లకు అనుకూలంగా చట్టాలను మలుచుకొని నూతన పరిశ్రమలు లేకుండా ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు సంస్థలకు మార్చడమే కేంద్ర బిజెపి ప్రభుత్వం వాళ్ళ ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందు పాదయాత్రలో అనేక మంది ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ నిరుద్యోగులకు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ వారిని ఆదుకుంటామని మాట ఇవ్వ డం జరిగిందని, ప్రభు త్వం వచ్చి మూడు సంవత్సరాలు అయినా పై చదువులు పూర్తి చేసుకుని నిరాశతో ఎదురు చూస్తున్న నిరుద్యోగులుకు ఒక డీఎస్సీ కూడా తీయకుండా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు.

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేసి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచన చేసి తక్షణమే మెగా డీఎస్సీ విడుదల చేయాలన్నారు.

జనవరి 7 నుండి 10 తేదీలలో హైదరాబాద్‌లో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య 16వ జాతీయ మహాసభలలో దేశ వ్యాప్తంగా నిరుద్యోగుల సమస్యలపై ప్రణాళిక సిద్ధం చేసి పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మేకా భాస్కర్, జి.మధుమోహన్, వి.శ్రీను, ఎం.శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య స్కూల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



గాజువాక (విజయభానున్యూస్) : పెదగంట్యాడ బిసి రోడ్ లో ఉన్న చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఆవరణలో క్రిస్మస్ ట్రీని ఏర్పాటుచేసి గ్రీటింగ్స్ తో అలంకరించి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈ క్రిష్ మస్ వేడుకలలో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని ఆట పాటలతో అలరించారు. చిన్నారులందరూ క్రిష్ మస్ వేషధారణ వేసి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. యేసు జననం విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి మిఠాయిలు పంచిపెట్టారు. క్రిస్మస్ వేషధారణలో ఉన్న చిన్నారులకు బహుమతులు అందజేశారు.

ఈ క్రిస్మస్ వేడుకల్లో ప్రిన్సిపాల్ కనక వల్లి పాల్గొని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖ దక్షిణ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో

# శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ ట్రస్ట్ బోర్డ్ కమిటీ ప్రమాణ స్వీకారం



విశాఖపట్నం (విజయ భాను న్యూస్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ట్రస్ట్ బోర్డ్ కమిటీ శుక్రవారం విశాఖ దక్షిణ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేసారు. టౌన్ కొత్త రోడ్ నుండి బాజాభజంత్రిలతో 300 మంది మహిళలు కలశాలతో ర్యాలీ గా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి ప్రత్యేక పూజల అనంతరం ఆలయట్రస్ట్ బోర్డ్ చైర్ పర్సన్ గా కొల్లి సింహాచలం, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గా మీసాల అశోక్ కుమార్, బెహరా వెంకటరత్నం, బుద్ధల అనురాధ, నోల్ల గురమ్మ, ఎస్.సతీష్, వి.మారుతి ప్రసాద్,ఎం.ధనలత, కె.శ్రీనివాస శర్మ లతో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జ్యోతి మాధవి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ,జీవీఎంసీ కార్పొరేటర్లు కోడూరు అప్పలరత్నం, జీ.లావణ్య, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు పీతల వాసు,సనపల రవీంద్ర,కనకల ఈశ్వర్,రీసు అనురాధ, పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

# పిడబ్ల్యు కార్యదర్శిని కలిసిన సొసైటీ పాలకవర్గ సభ్యులు!


పిడబ్ల్యు కార్యదర్శి ఎమ్.నాయుడు అభినందిస్తున్న సొసైటీ పాలకవర్గ సభ్యులు!

గాజువాక (విజయభాను న్యూస్) : హెచ్‌పిసిసిఎల్‌సిఎస్ నూతన పాలకవర్గ సభ్యులు ఎన్నికైన సందర్భంగా హెచ్పిసిఎల్ పెట్రోలియం వర్కర్స్ యూనియన్ ఎం. ఎం నాయుడు ను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభి నందనలు తెలిపారు, అనంతరం పి డబ్ల్యూ కార్యదర్శి ఎమ్. ఎం. నాయుడు మాట్లాడుతూ...

సంస్థ అభి వృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు, తద్వారా వచ్చే ప్రతి ఫలం అనుభ వించాలని తెలియజేశారు, నాయుడు ని కలిసిన వారిలో ప్రెసిడెంట్ ఎన్.వి.రమణ, కార్యదర్శి వై. అప్పలరాజు, వైస్ ప్రెసిడెంట్ బి. చిన్నారావు, కోశాధికారి వై. ఏ. భాస్కరరావు,( భాను), ఎన్. పైడ్రాజు, చెల్లుబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు,

# స్వామీజీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## మండల కన్వీనర్ చిరికి అప్పారావు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం పరవాడ గ్రామంలో నేడు ఉదయం 5-00 గంటలకు మేలుకొలుపు సమయంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్రిపుర రాష్ట్ర బాలాత్రిపుర సుందరి పీఠ, భగాకళాముఖ పీఠాధిపతులు పూజ శ్రీ కపిలేశ్వరానందగిరి పరవాడ గ్రామానికి స్వామిజీ వస్తున్నారు అని సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు మండల కన్వీనర్ చిరికి అప్పారావు, ఉపమండల కన్వీనర్ వానపల్లి అప్పలరాజు, గ్రామం కమిటీ సభ్యులు తెలిపారు.

దేశంలో వున్న 18 శక్తి పీఠాల్లో ఒక శక్తి పీఠానికి సంరక్షణ. కావున గ్రామం భక్తులు అందరూ ఎక్కువ సంఖ్యలో పాల్గొని స్వామి జీ ఆశీస్సులు పొందుతారని సంస్థ సభ్యులు కోరుతున్నాము. ఈకార్యక్రమంలో ప్రజలు అందరూ ఎక్కువ సంఖ్యలో పాల్గొని స్వామి జీ ఆశీస్సులు పొందుతారని సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు కోరుతున్నాము.

# ప్రజల వద్దకే పథకాలు



అచ్యుతాపురం ( విజయబాను న్యూస్ ) : సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజల వద్దకే పథకాలు అందిస్తున్నారని ఎంపీపీ కోనా సంధ్యా బుజ్జి, జడ్పీటీసీ లాలం రాంబాబు, కో ఆప్షన్ జడ్పీటీసీ నర్మాల కుమార్ అన్నారు . శుక్రవారం మల్లవరం గ్రామంలో 24 టన్నులు సమీకృత దాన పంపిణీ చేశారు. పశువులు ఆరోగ్యంగా ఉండాలని అన్నిరకాల విటమిన్లతో కలిపిన దాన ఇవ్వడం వల్ల పశువులు ఎటువంటి జబ్బులు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటాయని ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు సర్పంచ్ పిన్నమరాజు వాసు, ఎంపీటీసీ రావి నాగలక్ష్మి శోభన్ బాబు, వ్యవసాయ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి

వ్యవసాయం-పర్యావరణ యూనిట్‌గా స్థానిక సాంకేతిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి. పంటల మార్పిడి, జీవ సేంద్రియ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పర్యావరణ వ్యవస్థతో ఇమిడ్చి, ఆధునికతను జోడించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరపరుచాలి. భూమి ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, భూసారం పెంపొందింపు, నేల కోతను నివారించటం ద్వారా ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకోవాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేవలం భారత్ అనుకుంటేనే కాదు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం. కోపెన్ హాగెన్ సదస్సులో నిర్ణయించినట్లుగా ఉద్గారాలను తగ్గించటం ద్వారా ఉష్ణోగ్రత పెరుగకుండా భారత్ కృషిచేయాలి. పర్యావరణ మార్పులకు అనుకూల విధానాలను రూపొందించుకుంటూనే, అభివృద్ధి చెందిన దేశాలు కార్బన్ ఉద్గారాల విడుదలకు మూల్యం చెల్లించేవిధంగా ఒత్తిడి తెస్తేనే పర్యావరణం పరిరక్షించబడుతుంది. పర్యావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆహారభద్రతపై నీలినీడలు అలుముకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన హరితహారంతో మొక్కలు వనాల పెంపకం చేపట్టింది. అనావృష్టిని ఎదుర్కొనేందుకు చెరువుల పునరుద్ధరణ దాదా పు పూర్తయ్యింది. పంటల వైవిధ్యీకరణకు బాటలువేసింది. దీంతో పర్యావరణ మార్పులు విపరీతంగా చోటు చేసుకున్న ప్పటికీ, సాగును సజావు గా సాగించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నది. ఒక్క మాట లో చెప్పాలంటే, పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు, తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగానే తయారైందని తెలుస్తున్నది. వాతావరణ మార్పులతో అభివృద్ధి దేశాల్లో ఆహారధా న్యాల ఉత్పత్తి తరిగిపోతున్నది. మరో రెండు సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగి తే దేశంలో ప్రధాన ఆహారపంట వరి ఉత్పాదకత హెక్టారుకు ఒక టన్ను తగ్గిపోనున్నది. 2050 నాటికీ ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగినా, దేశంలో మరో ప్రధాన ఆహారపంట గోధుమ ఉత్పాదకత తగ్గిపోతుంది. సాగుకు అనుకూల భూమి తగ్గిపోనున్నది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటరకాలు సాగుకు పనికిరావు. ఏడాదికి ఒక్క మన దేశంలోనే దాదాపు 70 లక్షల టన్నుల మేర ఉత్పత్తి పడిపోనున్నది. దీనికితోడు ఆకస్మిక వరదలు, వర్షాల లేమి సంభవించనున్నాయి. 2009లో సంభవించిన అననుకూల వర్షాభావ పరిస్థితుల వల్ల, ఒక కోటి 50 లక్షల టన్నుల వరి, 40 లక్షల టన్నుల ఇతర ఉత్పత్తి పడిపోయింది. పర్యావరణ మార్పుల వల్ల, అసాధారణ పరిస్థితులు భారత వ్యవసాయంలో చోటుచేసు కుంటున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఒక్క 2015లోనే దేశంలో 15 రాష్ట్రాలు వీటి ప్రభావాన పడితే, దాదాపు 33 శాతం పంటల సాగు విస్తీర్ణం దెబ్బతిన్న ది. ఇరువై వేల కోట్ల రూపాయల పైనే రైతులు నష్టపోయారు. పంటల బీమా లాంటి పథకాలతో ఆదుకుంటే తప్ప, రైతు సాగులో నిలబడలేరని భారత హరితవిప్లవ పితామహులు స్వామినాథన్ గుర్తుచేయాల్సి వచ్చిం ది. ఇది దేశ ఆహారభద్రతకు ప్రత్యక్ష హెచ్చరిక. ఎంత త్వరగా పరిష్కారం వెతికితే, అంత త్వరగా దేశం, ఆహార భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు మరిన్ని పర్యావరణ సవాళ్లు పొంచి ఉన్నట్లు ప్రపం చబ్యాంకు షాక్ వేవ్స్' నివేదిక తెలుపుతున్నది. పర్యావరణ మార్పుల ప్రభావాన్ని గత 25 ఏండ్లలో అధ్యయనంలో 14 శాతం ప్రజలు పేదరి కం నుంచి బయటపడితే, ఏడాదికి సరాసరిన 12 శాతం ప్రజలు మళ్లీ పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఎండల తీవ్రత, వర్షాల లేమి వల్ల, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 25 ఏండ్లలో 15 వేల మందికి పైగా పేదలు చనిపోయారు. ప్రపంచంలో సూడాన్ దేశం తర్వాత, అత్యధిక మరణాలు జరిగినయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే. 2030 నాటికీ ఐదు శాతం మేర ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతుంది. దీంతో పేదరికం పెరుగనున్నది. 2030 నాటికీ పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టకపోతే, పేదరికం 30 శాతానికి చేరుకోనున్నది. కరువు, నీటికొరత, తద్వారా పంట నష్టాల వల్ల పంటల దిగుబడులు తగ్గి ఆహారకొరత పెరగనున్నదని నివేదిక తెలిపింది.

# క్రీడాప్రతిభ ప్రదర్శకు సరైన వేదిక వైఎస్ఆర్ కప్

- బయటపడుతున్న క్రీడా ఆణిముత్యాలు
- మూడు రోజుల్లో 168 మ్యాచ్ లు విజయవంతంగా పూర్తి
- విశాఖ క్రీడాకారులు ప్రతిభ అంతర్జాతీయంగా చూసే సమయం ఆసన్నమైంది
- ఎంపీ విజయసాయి రెడ్డి కల నెరవేరబోతోంది




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నైపుణ్యం కల్గిన ఎందరో క్రీడాకారులు తమలోని ప్రతిభను ప్రదర్శించేందుకు సరైన వేదిక కోసం సంవత్సరాలు తరబడి ఎదురుచూస్తారు. గతంలో దొరికిన వేదికలన్నీ ఒక గల్లీకో లేదా ఒక ప్రాంతానికో మాత్రమే పరిమిత మయ్యేవి. అత్యాధునిక సంకేతికత ఉపయోగించి నిర్వాహిస్తున్న వైఎస్ ఆర్ కప్ టోర్నీ క్రీడాకారులు ప్రతిభను విశాఖనగరంతో పాటు క్రిక్ హీరోస్ యాప్ ద్వారా విశ్వవ్యాప్తం చేసి గల్లీ క్రీడాకారులకు అంతర్జాతీయవేదికను అందించింది. క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు వైఎస్ ఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ రూపంలో సరైన వేదిక దొరకడంతో ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. క్రీడాకారులు ప్రదర్శిస్తున్న నైపుణ్యం చూస్తుంటే విశాఖ క్రీడాకారులను అంతర్జాతీయ వేదికపై చూడాలన్ని రాజ్యసభ సభ్యులు, టోర్నీ నిర్వాహకులు విజయసాయి రెడ్డి కల నెరవేరే రోజు ఎంతో దూరంలో లేదని అనిపిస్తుంది. గల్లీ క్రీడాకారులకు కౌంటీ అనుభవం అందించాలన్న టోర్నీ లక్ష్యం సత్ఫలితాలనిస్తోంది. గురువారం టోర్నీ రెండవరోజు పోర్టు స్టేడియంలో జరిగిన ఓ మ్యాచ్ లో89 వ వార్డుకు చెందిన విజయసాయి రెడ్డి టీం పది ఓవర్లలో రెండు సెంచరీలతో సహా ఏకంగా 248 పరుగులు చేసి భారీ స్కోరు సాధించగా శుక్రవారం ఆంధ్ర యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజ్ ఏ-గ్రౌండు లో జరిగిన రెండవ మ్యాచ్ లో 19 వ వార్డుకు చెందిన సూరాడ జెపి కింగ్స్ ఆటగాడు పి శ్యాం 9 బంతుల్లో 9 సిక్స్ లు కొట్టి మరో రికార్డు సృష్టించాడు. ఇతను 22 వ వార్డుకు చెందిన గోవిందమ్మ-11 టీంపై కేవలం 26 బంతుల్లోనే 83 పరుగులు సాధించి ఏయు ఇంజనీరింగ్ కాలేజీ-ఏ గ్రౌండులో పరుగులు వరద పారించాడు. జట్టు 163 పరుగులు భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు పోర్టు స్టేడియంలో పరుగులు సునామీ కొనసాగుతూనే ఉంది. గురువారం జరిగిన మ్యాచ్ లో 89 వ వార్డుకు చెందిన విజయసాయి రెడ్డి టీం ఆటగాళ్లు పృధ్వీ, రాం లు సెంచరీలలో చెలరేగగా, శుక్రవారం జరిగిన ఓ మ్యాచ్ లో 92 వ వార్డుకు చెందిన జి హెచ్ ఎస్ టీం ఆటగాడు ఎం వెంకటసాయి కేవలం 27 బంతుల్లో 92 పరుగులు సాధించి నాటౌట్ గా నిలిచాడు. వెంకట సాయి సృష్టించిన విధ్వంసం ఫలితంగా జట్టు 176 పరుగులు భారీ స్కోరు సాధించింది. వైఎస్ ఆర్ కప్ టోర్నీ సీజన్-2 ఇది మూడవ అత్యదిక స్కోర్. విజయసాయి రెడ్డి టీం 248 పరుగులు సాధించి మెదటిస్థానంలో ఉండగా, శాంతిగిరి లెజెండ్స్ టీం 188 పరుగులు సాధించి రెండవ స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు వైఎస్ ఆర్ కప్ టోర్నీలో క్రీడాకారులు ప్రదర్శను ప్రత్యక్షంగా చూస్తున్న ప్రేక్షకులతో పాటు క్రికెట్ స్కోరింగ్ యాప్ క్రిక్ హీరోస్ ద్వారా లక్షలాది క్రికెట్ అభిమానులు లైవ్ స్కోర్ ను పాలో అవుతున్నారు. వైఎస్ ఆర్ క్రికెట్ కప్ టోర్నీ నైపుణ్య ప్రదర్శనకు వేదిక కావడంతో ఆణిముత్యాల్లాంటి ఆటగాళ్లు బయట పడుతున్నారు.

**మూడు రోజుల్లో 168 మ్యాచ్లు విజయవంతంగా పూర్తి**

ఈ నెల 21న పోర్టు స్టేడియంలో వైఎస్ ఆర్ కప్ టోర్నీ ప్రారంబించిన మరుసటి రోజు నుంచి జివిఎంసి పరిధిలోని ఎంపిక కాబడిన 14 గ్రౌండులలో రోజుకు 56 మ్యాచ్ లు చెప్పున మూడు రోజుల్లో మెత్తం 168 మ్యాచ్ లు విజయవంతంగా పూర్తయినట్లు నిర్వాహక బృందం సభ్యులు, ఏయు ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ ఛీఫ్ విజయ్ మోహన్ తెలిపారు. ప్రతి గ్రౌండ్ లోనూ రోజుకు నాలుగు మ్యాచ్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మ్యాచ్ అనంతరం మ్యాన్ ఆప్ ద మ్యాచ్ ట్రోఫీని విజేతలకు అందజేస్తున్నట్లు వివరించారు.

రోజువారీ గ్రౌండ్ లు సందర్శనలో బాగంగా శుక్రవారం నిర్వాహక బృందం సభ్యులు విజయ్ మోహన్, పల్లవి, జేమ్స్ స్టీఫెన్, లక్ష్మణ్ లు ఆంధ్ర మెడికల్ కాలేజ్ గ్రౌండ్, గాయంత్రి కాలేజ్ గ్రౌండ్, ఇందిరా ప్రియదర్శిని గ్రౌండ్, భీమిలి గ్రౌండ్, ఏయు లోని 4 గ్రౌండులను సందర్శించి అక్కడి ఏర్పాట్లు మ్యాచ్ నిర్వాహణ తీరును పరిశీలించారు.

# కైరళీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : కైరళీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్ర వారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం.కే. లిస్సిదినేష్ విద్యార్థినీ విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటపాటలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. విద్యార్థులంతా క్రిస్మస్ వేడుకలు నిర్వహించి ఆనందంగా పాఠశాలలో గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.కె.దినేష్, పిఈటి సంతోష్, తదితర ఉపాధ్యాయుల బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సమకాలీన కవి సమయం

### పరోపకారం ఇదం పుణ్యం

పరోపకార పుణ్యాయ
పాపాయ పరపీడనం అన్నది ఆర్యోక్తి
నిరంతరం అప్రమత్తతో
మెలగడమే అసలు విజయ రహస్యం
అజాగ్రత్త అపజయానికి సోపానం
పరోపకారమే లక్ష్యంగా బ్రతికే
మానవుడికి అమరత్వం సాధ్యం
రాళ్ళ దెబ్బలు తిన్నా
తియ్యని ఫలాలను అందించే చెట్లు
ఔషధం లాంటి కమ్మని
పాలను ఎల్లెడలా ఇచ్చే గోమాత
పరోపకార తత్వానికి
చక్కని నిదర్శనములు

కవిత రచన:
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : మార్గశిర ; తిథి : షష్టి సా.4.01; పుబ్బ రా.1.44; వ.ఉ.9.27 ల 11.04 — శనివారం 25-12-2021

a **మేషం** :మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. b **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. c **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. d **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి. e **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చు కుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధిక మవుతాయి. f **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యో గులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బంది లెదుర్కొంటారు. g **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు ఆశాజనకం. h **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. i **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. j **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ధాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. k **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. L **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు.



# అన్వేషకులు

## సంకీర్తన

లోకం శోకమయం అని గుర్తించిన బుద్ధుడు, దాన్ని తొలగించేందుకు మార్గాన్వేషణ సాగించాడు. దుఃఖం చీకటిలాంటిది. దూషించినా, శపించినా, పోట్లాడినా అది పోదు. చిరుదివ్వె వెలిగిస్తేనే అంథకారం తొలగుతుంది. కాంతికి రణాలే లోకాన్ని సంతోషంతో నింపుతాయి.

అన్ని దుఃఖాలకు మూలకారణం కోరికలని బుద్ధుడు కనుగొన్నాడు. చుట్టుముట్టిన కాంక్షల కారుచీకటి తొలగేలా, మానవాళికి దివ్యమైన మార్గం చూపే దివ్వెను వెలిగించాడు. స్వార్థం, అహంకారం ఉన్నచోట శాంతి అనేకాంతి కిరణానికి చోటు వుండదు. లోకానికి దారిచూపిన మహాత్ములందరూ, ముందుగా తమలోని తిమిరంతో సమరం చేసినవారే. బుద్ధుడిలా కఠోరదీక్ష వహించి, మార్గాన్వేషకులుగా మారినవారే. వారు లోకం సుఖసంతోషాల కోసం తమ సుఖాల్ని వదులుకున్నారు. ప్రకృతి ధర్మాల్ని అసాంతం పరిశీలించారు. చావు పుట్టుకల గుట్టు తెలుసుకున్నారు. శ్రీకృష్ణ భగవానుడు 'గీత' ద్వారా అందించిన సందేశం అదే. ఆధునిక యుగంలో స్వామి రామతీర్థ ఇచ్చిన సమాధానం అదే!

రామతీర్థ రుషీకేశ్‌లో ఉన్నప్పటి సంఘటన ఇది. ఒకరోజు ఆయన బంధువు దుఃఖిస్తూ అక్కడికి వెళ్లాడు. ఆయన ప్రశ్నార్థకంగా చూశారు. ఇంకేముంది నాయనా! అంతా అయిపోయింది. మీ గ్రామం మురళీవాలాలో వుండే నీ కుమారుడు చనిపోయాడు' అన్నాడా బంధువు.

స్వామిలో ఎలాంటి చలనం కనిపించలేదు. 'గాలి వీస్తుంటుంది. నీరు ప్రవహిస్తుంటుంది. అవి ఎంత సహజమో, చావు పుట్టుకలు సైతం అంతే. ఈ సహజ పరిణామానికి నువ్వుగాని, నేను గాని విలపించడం ఎందుకు' అని ప్రశ్నించి ఆయన తిరిగి ధ్యానంలోకి వెళ్లిపోయారు. ప్రకృతి పరమ రహస్యాన్ని విజ్ఞాన శాస్త్రవేత్తలా, ఆధ్యాత్మిక తత్వవేత్తా తెలుసుకోగలడని ఆయన నిరూపించారు.

జపాన్, ఇంగ్లాండ్, ఈజిప్ట్, అమెరికా దేశాల్లో పర్యటిస్తూ రామతీర్థ సత్యాన్వేషణ కొనసాగించారు. 'కార్యసిద్ధి కావాలంటే ముందుగా మనసు చైతన్యవంతం కావాలి. నిరంతర నదీ ప్రవాహంలా అది మారాలి' అని ఆయన తేటతెల్లం చేశారు.

సత్యాన్వేషకులకు తరచుగా గురువులు తారసపడతారు. 'అందరికంటే నేనే గొప్ప, ఎవరి నుంచి ఏమీ నేర్చుకోవాల్సిన అవసరం లేదు' అని భావించేవారికి ఎక్కడా గురువు లభించడు. జీవితానుభవాలతో పండిపోయిన వృద్ధుల్లో పలువురు 'తెలుసుకోవాల్సింది చాలా ఉంది' అనే సత్యాన్ని గ్రహిస్తారు.

రవీంద్రనాథ్ ఠాగూర్ బాల్యం నుంచే కవితలు రాసేవారు. ప్రకృతిని మనోహరంగా వర్ణించేవారు. ఓ రోజు ఓ బంధువు 'నీ భాష బాగుంటుంది. నీ కవిత్వం వినడానికి ఇంపుగా వుంటుంది. అందులోని భావాల్ని నువ్వు అనుభవాల్ని బట్టి రాస్తున్నావా, లేక కల్పనలా' అని సూటిగా ప్రశ్నించాడు. అవన్నీ కల్పనలు కావడంతో, ఠాగూర్ సమాధానం ఇవ్వలేదు. ఆ బంధువు ఒక నవ్వు నవ్వి వెళ్లిపోయాడు.

ఆ తరువాత ఒకనాటి సాయంత్రం ఠాగూర్ సముద్రతీరానికి షికారుకెళ్లారు. అక్కడ సూర్యుడు సముద్రజలాల్లో తళతళలాడుతూ ప్రతిఫలిస్తున్నాడు.

సముద్రం ఇవతల ఉన్న ఒక గుంటలోని నీటిలోనూ సూర్యకిరణాల కాంతి పడటాన్ని ఆయన చూశారు. 'నా అన్వేషణ ఫలించింది. పరమేశ్వరుడి ప్రతిబింబాన్ని ప్రతిచోటా దర్శించవచ్చు అనే సత్యం గ్రహించాను' అనుకుంటూ తిరిగి ఇంటికి వెళ్లిపోయారు. ఆనాటినుంచి ఠాగూర్ రాసిన కవితల్లో ప్రకృతి వర్ణనతో పాటు దైవతత్వం ప్రతిఫలించడం మొదలైంది.

ఇదే సత్యం భాగవతం వంటి పురాణగాథల్లోనూ కనిపిస్తుంది. మహర్షులు తమ ఆధ్యాత్మిక అనుభవాల్ని, అన్వేషణ ఫలితాల్ని పురాణాల రూపంలో వెల్లడించారు. అనంతర కాలంలో, ఆధునిక మేధావులు మళ్లీ అన్వేషణ సాగించడం ద్వారా అవే సత్యాల్ని తిరిగి ఆవిష్కరించారు!

# మద్యపానం నిషేధం ఎప్పుడు?

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : వైసిపి అధికారంలోకి వచ్చిన మరుక్షణమే రాష్ట్రంలో మద్యపానం నిషేధం అంచెలంచెలుగా అమలు చేస్తామని పాదయాత్రలో చెప్పి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎందుకు మాట తప్పుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గంటా నూకరాజు మాట్లాడుతూ దేశంలో మాట తప్పిన ముఖ్యమంత్రుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందు వరుసలో ఉంటారని అన్నారు. అధికారంలోకి వస్తే మద్యపానం నిషేధం అంచెలంచెలుగా అమలు చేస్తామని చెప్పి, నేటికి అధికారం చేపట్టి 30 నెలలు దాటినా ఎందుకు మౌనం వహిస్తున్నారని అన్నారు. మద్యపానం ద్వారా ప్రభుత్వానికి గతంలో 9వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తే, నేడు 20 వేల కోట్ల రూపాయలు ఆదాయమే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని అన్నారు. దేశమంతా నగదు చెల్లింపులు డిజిటల్ పద్దతులో జరగాలని ప్రభుత్వాలే చెబు తున్నాయని, కానీ ప్రభుత్వం ద్వారా నడుపుతున్న మద్యం దుకాణాల్లో మన రాష్ట్రంలో మాత్రం డిజిటల్ పేమెంట్స్ అమలు చేయడం లేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత మద్యంపై విపరీతంగా ధరలు పెంచారని, దీనికి కారణం ప్రజలు మద్యానికి దూరమవుతారని చెప్పారని అలాంటప్పుడు ఇప్పుడెందుకు ధరలు తగ్గించారని ప్రభుత్వాన్ని గంటా నూకరాజు ప్రశ్నించారు. జనాలు మద్యం ఎక్కువగా తాగాలని ప్రభు త్వం ప్రోత్సహిస్తుందా అని అడిగారు. మద్యపానం నిషేధంపై ప్రభుత్వం పునరాలోచించి మహిళకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని గంటా నూకరాజు అన్నారు.

# వనదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా చండీహోమం



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహ వచనం,అమ్మవారికి మూల, మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11 గంటలకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను అర్చకులు కొంపెల్ల.మూర్తి, చిట్టెం.వాసు, చిట్టెం.నగేష్, కూచిభట్ల.ప్రసాద్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది,భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

# ఆటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : గవర్నమెంట్ ఇండియా నెహ్రూ యువ కేంద్రం భీమిలీ బ్లాక్ ఆధ్వర్యంలో ఈనెల 22,23 తేదీలలో చిట్టివలస బాలుర హైస్కూల్ లో భీమిలి బ్లాక్ లో ఉన్నటువంటి అన్ని కబాడీ,వాలీబాల్, కోకో, లాంగ్ జంప్, లాంగ్ రన్, ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగిందనీ లోడగల అచ్చిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా భీమిలీ ఎస్.ఐ సంతోష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ యువకులు ఈ రెండు రోజుల్లో జరిగిన ఆటలలో గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన చేతులమీదుగా బహుమతులు అందజేసారు.నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి గొర్రెల మహేశ్వర పాల్గొని ఈ నెహ్రూ యువ కేంద్రం యువతీ యువకుల కోసం ఇటువంటి స్పొట్స్ మీట్స్,సోషల్ యాక్టవిటీస్ కోసం అనేక కార్రయమాలు చేపడుతుందనీ తెలిపారు.హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి. మురళి మోహన్ మాట్లాడుతూ ఈ రెండు రోజులు కూడా అన్ని ఆటలలో పాల్గొనీ చక్కగా తమ ఆటను చక్కగా ఆడారని ఈ కార్యక్రమంలో సుమారు 700 మంది యువతీ యువకులు పాల్గొనటం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు.కబ్బడి విన్నర్స్:- ఎస్.కోట, కొత్త పేట,కబాడీ రనార్స్:- రేఖవానిపాలెం ,వాలీబాల్ విన్నర్స్:- చిట్టివలస,వాలీబాల్ రన్నర్స్: నిడిగట్టు,కబాడీ మహిళలు విన్నర్స్:- కెజిబివి ఆనందపురం, కబ్బడి మహిళలు రనర్స్:- చిట్టివలస హైస్కూల్ బాలురు,లాంగ్ రన్ 2కిమీ విన్నార్స్:- నరెంద్ర ,. 2. మహెంద్ర 3హరిబాబు విజేతలుగా నిలిచారనీ వీరికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత లీలా ప్రసాద్ ,స్కూల్ చైర్మన్ సత్యవతి , టి. శంకర్ రావు ,యు.మధు, బి.వంశీ,బి.దిలీప్, పృధ్వీరాజ్, తారకేష్,హరిబాబు, రాము, బంటుపల్లి.వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువుని కోల్పోయిన గిరిజన మహిళను పరామర్శించిన ఎంపీపీ



కొయ్యూరు, (విజయభాను న్యూస్) : నవజాత శిశువుని కోల్పోయి చికిత్స పొందుతున్న గిరిజన మహిళను కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్‌బాబు శుక్రవారం పరామర్శించారు. ఇటీవల నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో నవజాత శిశువును కోల్పోయిన కొయ్యూరు మండలం నడింపాలెం గ్రామానికి చెందిన గిరిజన మహిళ లోవలక్ష్మి మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం డాక్టర్ గోపాలరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించి ఈ ఘటనకు సంబంధించి వివరాలు, ఆరోగ్య పరిస్థితిని బాధితురాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ విషయాన్ని పై అధికారులు దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని, బాధితురాలను ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఆయన వెంట మూలపేట సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి, మూలపేట వైస్ సర్పంచ్ పొట్టిక పోతురాజు, సింహాచలం, రేవళ్లు, నాగేంద్ర, కుశల తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న సంక్షేమం.. జగనన్న ధ్యేయం

## రైతులకు టార్పిలైన్లు పంపిణీలో కోన



పరవాడ (విజయభాను న్యూస్) : రైతున్న సంక్షేమమే సిఎం జగన్న ద్యేయమనీ మండల వ్యవసాయ కమిటి చైర్మన్ కోనరామారావు అన్నారు.రైతు దినోత్సవం సందర్భంగా పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజు ఆదేశాలతో నాయుడు పాలెం పంచాయతీ మరియు చీపురుపల్లి పంచాయతీ పరిధిలోని రైతులకు జాతీయ ఆహార భద్రత కార్యక్రమంలో భాగంగాప్రభుత్వం సబ్సిడీపై స్పేయర్స్ మరియు టార్పాలిన్ లు రైతులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు హజరై అయన చేతులు మీదగా పంపిణీ చేశారు. అనంతరము అయన మాట్లడుతూసబ్సిడీపై సర్కార్ అందిస్తున్న స్పేయర్స్ ను మరియు టార్పిలైన్ లులబ్దిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలానీ కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపాలెం వ్యవ సాయ సలహా కమిటీ చైర్మన్ కూండ్రపు సీతారామయ్య , మండల వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు బండారు రాజశేఖర్ ,కన్నూరు అయ్యబాబు, కృష్ణ బాబు, యమహా నాయుడు, గంగరాజు, అప్పలనాయుడు, పంచాయతీ సెక్రెటరీ రమేష్ మరియు ఆర్ బి కె అసిస్టెంట్లు అనూష, పృథ్వి రైతులు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పిఎఫ్ సొమ్ము ను బ్యాంక్ ఖాతాలో జమ చేసుకోండి

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : చిట్టివలస జూట్ మిల్ కార్మికులు గతంలో పిఎఫ్ సొమ్ముకు అప్లికేషన్లు పెట్టిన కార్మికుల లిస్టును జూట్ మిల్ యాజమాన్యం కార్మికుల జాబితాను గేటు పై వేయడం జరిగిందనీ చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులు జె.వి కైలాష్ రెడ్డి, దల్లి అప్పలరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో అప్లికేషన్ పెట్టుకున్న కార్మికులు జూట్ మిల్ గేట్ వద్దకు కార్మికుని బ్యాంకు బుక్, జీవితము టిక్కెట్టు,నష్టపరిహారం పొందిన కాఫీ జెరాక్స్ పట్టుకొని వెళ్లి కార్మికులకు రావలసిన పిఎఫ్ సొమ్మును సంతకాలు పెట్టి మీ బ్యాంకు ఖాతాలో జమ చేయించుకోవాలనీ ప్రకటనలో తెలిపారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు స్వాధీనం



పట్టుబడ్డ ట్రాక్టర్లు

మాకవరపాలెం, (విజయభాను న్యూస్) : మాకవరపాలెం మండలం జాజిగెడ్డలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కేసులు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# యేసు క్రీస్తు బోధనలు సర్వమానవాళికి అనుసరణీయం

## మాజీ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహం



అనంతగిరి విజయభాను న్యూస్ : గురువారం రాత్రి విశాఖ జిల్లా దేవరపల్లి మండలం నల్లబెల్లి గ్రామంలో యేసుక్రీస్తు ప్రార్థన మందిరం ఆద్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ మరియు నూతన చర్చ్ ప్రారంభోత్సవానికి మూఖ్య అతిధిగా హాజర య్యారు. బిషప్ కృపాకర్ తో కలిసి కేక్ కట్ చేసీ నూతన మందిరం ను ప్రారంభిం చారు అనంతరం అబ్రహం మాట్లాడుతూ దీనాస్థితిలోని అభాగ్యులకు సేవ చేయడమే మానవత్వమని అదే ప్రభువైన యేసుక్రీస్తు సందేశ సారాంశమని చెప్పారు.... ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి తిమోతి,మాజీ సర్పంచులు కామేశ్వరరావు, వాసుదేవ్,టీడీపీ నేతలు అప్పాలస్వామి,ధయానిధి మరియు అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

# వ్యాక్సినేషన్ సెంటర్ ను సందర్శించిన అప్పికొండ



పరవాడ, (విజయభాను న్యూస్) : 79వ వార్డ్ ప్రశాంతినగర్ సచివాలయం పరిధిలో కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియను వార్డ్ ఇంచార్జ్ అయినటువంటిఅప్పికొండ మహాలక్ష్మి నాయుడు సందర్శించారు .ప్రజలందరూ కూడా ఇంకా ఎవరైనా వాక్సినేషన్ వేసుకోకపోతే త్వరగా వేసుకోవాలని సూచించారు. అలాగే సచివాలయం సిబ్బందికి వాలంటీర్స్ కి ఇంకా వాక్సిన వేసుకోకుండా ఎవరైనా మిగిలిపోయిన వారు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి వెంటనే వేయించాలని కొరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ భాస్కర్, ఏఎన్ఎం, వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఘాట్‌రోడ్డును బాగుచేయాలని విజ్ఞప్తి



బోల్తా పడిన ఆటో

కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ పరిధిలోని గరిమండ ఘాట్ రోడ్డును బాగు చేయాలని గామస్థులు అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. ఆ ఘాట్ రోడ్డ వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, కేవలం 150 మీటర్ల సిసి ర్యాంపు వేస్తే 20 గ్రామాల ప్రజలు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గతంలో ఎన్నో సార్లు గర్భిణీలు అంబులెన్స్ సేవల కోసం పెదవలస పిహెచ్‌సి వైద్యాధికారులకు, ఐటిడిఎ అధికారులకు ఫోన్ చేస్తే రోడ్డు బాగోకపోవడంతో అంబులెన్స్‌ను పంపించలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరుతున్నారు.

# విశ్వహిందూ పరిషత్ లో భగవద్గీత విజేతలు



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : విశ్వహిందూ పరిషత్ విశాఖ జిల్లా వారు నిర్వహించిన భగవద్గీత ఎనిమిదో అధ్యాయం పోటీలలో మండలం లోని మారేపల్లి గ్రామానికి చెందిన దోగ్గ భవాని, దేవరా పల్లి కి చెందిన సుగ్గు ఆర్య మందార, భగవద్గీత 8 వ అధ్యాయం పోటీలలో గెలుపొందారు. వీరిని శనివారం విజయవాడలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తితిదే ధర్మచర్య ఏ.అప్పలనాయుడు తెలిపారు. ఈ పోటీలలో విజేతలను పలువురు అభినందించారు.

# మడుతూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మండలంలో మడుతూరు గ్రామంలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎంపీపీ కోనా సంధ్యా బుజ్జి మాట్లాడుతూ ప్రేమ, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు బోధించారన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోటూరు సంజీవి, ఎంపిటీసీ శనివాడ జువ్వాలనాయుడు, వైసిపి నాయకులు తోట వెంకటేష్ , మలపరెడ్డి శ్రీనివాస్, పప్పల రాంబాబు, పాస్టర్లు పాల్గొన్నారు.

# మూతబడ్డ మహేశ్వరి థియేటర్

దేవరాపల్లి, (విజయభాను న్యూస్) :జీవో నెంబర్ 30 ప్రకారం సినిమా హాల్లో నిబంధనలు తప్పక పాటించాలని లేనిపక్షంలో వేటు తప్పదని తహశీల్దార్ జె. రమేష్ బాబు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, జీవో ప్రకారం రూ.30, రూ. 20, రూ.10, రూ.5 ధరలకు మాత్రమే టికెట్లు విక్రయించాలని ఆయన అన్నారు.

# రోటరీ క్లబ్ కమ్యూనిటీ హాల్ శంఖుస్థాపన

## - శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్



అన్నవరం (విజయభాను న్యూస్): తూర్పు గోదావరి జిల్లా అన్నవరం గ్రామం లో స్థానిక శివరున కొత్తపేట లో డిగ్రీ కళాశాల కు వెళ్లే మార్గంలో శనివారం నూతనంగా నిర్మింపబడే శ్రీ సత్యదేవా రోటరీ క్లబ్ కమ్యూనిటీ హాల్ కు ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు పర్వత. పూర్ణచంద్ర ప్రసాద్ కొబ్బరికాయ కొట్టి శంఖు స్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శెట్టిబత్తుల. కుమార్ రాజా, మండల ఎంపిపి పర్వత గుర్రాజు (రాజబాబు), రోటరీ క్లబ్ గవర్నర్ మాదిపల్లి. రామారావు, దాసరి.శ్రీను, భాస్కరరావు,ఘంటసాల.వెంకట్,రవి మాష్టారు. హరి ప్రసాద్, డాక్టర్ శ్రీకాంత్,వీర్ల. సూరిబాబు, రమణమూర్తి మాష్టారు,ప్రసాద్ మాష్టారు, ఆర్రై.భాస్కర ప్రసాద్, దాసరి.శంకర్ మరియు గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు, స్థానిక ఎంపీటీసీలు,లైన్స్ క్లబ్,వాసవి క్లబ్ ప్రతినిధులు, రోటరీ క్లబ్ సభ్యులు,స్థానిక వైయస్ఆర్ సీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలలో జివియంసి కమిషనర్ ఆకస్మిక పర్యటన



ములగాడ (విజయభాను న్యూస్) : పారిశ్రామిక ప్రాంతం పరిధి 61, 62వ వార్డులకు చెందిన మల్కాపురం మరిడిమాంబ కళ్యాణ మండపంలో గల హరిజన వీధి - 2 (1086351), పల్లివీధి (1086345), జాలారివీధి (1086346) సచివాలయాలలో జీవీఎంసీ కమీషనర్ డాక్టర్ జీ లక్ష్మీషా శుక్రవారం ఆకస్మిక పర్యటన చేసారు. ఈ పర్యటనలో ముందుగా సచివాలయ నోటీసు బోర్డులను పరిశీలించారు. తదుపరి సచివాలయ ఉద్యోగుల హాజరుపట్టీని, మూమెంట్ రిజిస్టర్, విజిటర్స్ రిజిస్టర్లను తణిఖీ చేసారు. అనంతరం సచివాలయం ద్వారా ప్రజలకు చేరుతున్న సేవలపై ఆరా తీసారు. యూజర్ చార్జీలంటే ఏమిటని ఇంతకుముందు వసూలు చేయకుండా ఇప్పుడే ఎందుకు వసూలు చేస్తున్నామని సెక్రటరీలను అడిగగా వారు ఇచ్చిన సమాధానంతో ఆయన సంతృప్తిని వ్యక్తం చేసారు. శానిటరీ సెక్రటరీలను పిలిచి యూజర్ చార్జీలపై సచివాలయ సెక్రటరీలకు, వాలెంటీర్లకు తగిన అవగాహన ఇవ్వాలని సూచించారు. సామాజిక పింఛన్ల తొలగింపుకు కారణాలు ఏంటని సంబంధిత సెక్రటరీలను అడిగారు. నవరత్నాలపై ప్రతీ సెక్రటరీకి అవగాహణ ఉండాలని ప్రజా సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని అలాగే సెక్రటరీలంతా సమయపాలన పాటించాలని విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ ఎం మల్లయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గొలగాని వీరారావు బుజ్జి ఆధ్వర్యంలో

# 27వవార్డు అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం



విశాఖపట్నం, (విజయభాను న్యూస్): 27వవార్డు, దొండపర్తి, కుమ్మరి వీధిలో శుక్రవారం కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి ఆధ్వర్యంలో మొదటిసారిగా వార్డ్ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమాలు లో భాగంగా 4.65 లక్షల రూపాయలతో కుమ్మరిబట్టి ఏర్పాటు కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్ల నుండి ఈ కార్యక్రమం రూపాంతరం చెందాల్సినదని తాను కూడా ఎన్నికల్లో ఇదే హామీని నెరవేరుస్తానని చెప్పానని కార్పొరేటర్ గా గెలిచిన తర్వాత మొట్టమొదటి కార్యక్రమానికి శంకుస్థాపన చేసినందుకు, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం చాలా సంతోషంగా ఉందని కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి గారు అన్నారు. వార్డులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలోనే ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం వార్డ్ ఇంజినీరింగ్ వర్క్స్ సత్యశ్రీ, వర్క్ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం, వార్డ్ టీడీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శివప్రసాద్, పీ. వీ. రమణారావు, గంగరాజు, ఎల్ల య్యమ్మ, నీలరాజు, పొలమ్మ, రాజు, వెంకటలక్ష్మి, త్రిమూర్తులు, తిరుమల రావు, అచ్చారావు,మల్లేష్, రాజశేఖర్, పరదేశి, . రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం




విశాఖపట్నం, (విజయభాను న్యూస్): కాపులుప్పాడలో ఉన్న చిలుకూరి బృందావన్ ఎస్టేట్స్ నందు భారతీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంట్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. భారతీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు, బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా ఇంచార్జి కోడూరు లక్ష్మీనారాయణ విచ్చేసారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నెలకొని ఉన్న సమస్యల గురించి వివరిస్తూ సమస్యల సత్వర పరిష్కారం కొరకు రాజకీయ తీర్మానం మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జివిఎంసి పరిధిలోని ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కొరకు తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.సుహాసిని ఆనంద్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయానంద రెడ్డి, నాగేంద్ర, ఇండిపెండెంట్ డైరెక్టర్ సాగి కాశీవిశ్వనాథ రాజు, షిప్పింగ్ కార్పొరేషన్ ఇండిపెండెంట్ డైరెక్టర్ చక్రవర్తి, బీజేపీ రాష్ట్ర సభ్యత్వ ప్రముఖ్ నాయుడు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ కొప్పిశెట్టి,జగపతి రాజా బహదూర్, పొలిమేర శ్రీనివాస్, దామోదర్ యాదవ్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అనాధలకు అండగా బాలభాను సేవా కార్యక్రమాలు







సింహాచలం, (విజయభాను న్యూస్) : ఓ చిన్న సేవా కార్యక్రమం సేవ చేయడానికి కావాల్సింది డబ్బు కాదు మంచి మనస్సు మనం ఎంతో ఖర్చు పెట్టి బట్టలు కొనుకుంటాం కానీ కొన్ని రోజులకు విసుగొచ్చి పడేస్తాం కానీ అసలు ఎవరైనా వాడి వదిలేసినా బట్టలు ఇస్తే బావుండు వేసుకోడానికి ఒంటి మీద ఒక జత బట్టలు కూడా లేవు ఎవరైనా ఇస్తే బావుండునని ఎదురు చూసే వారు ఫుట్పాత్ లపై రైల్వే స్టేషన్ లలో ఏజెన్సీ ప్రాంతాలలో ఎందరో ఉన్నారు వీలైతే వారికి వాటిని ఇద్దాం ఓ చిన్న సాయం చేద్దాం... మనసుకు ఎంతో సంతృప్తి కలుగుతుందని పిలుపునిస్తూ సామాజిక కార్యకర్త బాలభానుమూర్తి ఆధ్వర్యంలో విశాఖపట్నం రైల్వే స్టేషన్ ఆవరణలో గల సుమారు 32 మంది అనాధలకు టవల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం వేధ మాత శ్రీ గాయత్రి పీఠం సాయిశర్మ సహకారంతో చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాల భానుమూర్తి మాట్లాడుతూ సేవ చేయాలనే ఆలోచన అందరిలో కలిగించడమే ఆయన ముఖ్య ఉద్దేశ్యం అని ఎవరైనా దుస్తులు విరాళంగా ఇవ్వదలచిన వారు 9966559026 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు. ఒక షరతు చిరగని దుస్తులు శుభ్రంగా ఉతికి ఇస్త్రి చేసినవి మాత్రమే స్వీకరించిన బడును. అంతేగాని ఇంట్లో ఉన్న ఉతకని పాత దుస్తులు వదిలించుకోవడానికి అయితే మాత్రం తీసుకొనబడవు అన్నారు.


# దేశానికే ఆదర్శం... 'విశాఖ ఉక్కు కర్మాగారం'




గాజువాక (విజయభాను న్యూస్) : విశాఖ ఉక్కు కర్మాగారం చరిత్ర ఎంతో ఘనం. దాని ఏర్పాటు వెనక ఉన్న అమరుల త్యాగం వెలకట్టలేనిది. ఇక ఇప్పటికి యాభై ఏళ్ల క్రితం విశాఖలోని అనేక గ్రామాల రైతులు తమ ప్రాంతానికి ఉక్కు కర్మాగారం వస్తోందని భావించి ఆనందించి పాతిక వేల ఎకరాల దాకా భూములను ఇచ్చారు. ఇలా త్యాగాల పునాది మీద ఏర్పాటైన విశాఖ ఉక్కు దేశంలోనే మేటి అనిపించుకుంది. అయితే నష్టాల పేరిట విశాఖ ఉక్కుని ప్రైవేటీకరించే ప్రయత్నాలను చేస్తున్నారు. దేశంలో సీ షోర్ లో ఏర్పాటు అయిన ఒకే ఒక్క అతి పెద్ద ప్లాంట్ ఇది. ఏ సంస్థకు అయినా లాభాలు నష్టాలు అన్నది సహజం. అయితే సొంత గనులు ఉంటే విశాఖ ఉక్కు ఏనాడో లాభాల బాట పట్టేది అన్నది నిజం. కానీ అవన్నీ కేంద్ర పాలకులకు పట్టడం లేదు అని ఉక్కు ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ఏర్పాటై దశాబ్దాలు గడచినా కూడా ఈ రోజుకీ సొంత గనులు కేటాయించలేదు. ఇపుడు మాత్రం నష్టాలే కారణం అంటున్నారని వాపోతున్నారు. కేవలం 22 వేల కోట్ల రూపాయాలు మాత్రమే విశాఖ స్టీల్ కి అప్పులు ఉన్నాయి. వాటిని మూలధనంలో కలిపితే విశాఖ ఉక్కు దర్జాగా మళ్లీ నిలబడుతుంది. ఇదిలా ఉంటే విశాఖ ఉక్కు మరో ఘనతను తన ఖాతాలో వేసుకుంది. రైలు చక్రాలు తయారీలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రత్యేకత వేరు. భారీ ఆర్డర్స్ కూడా ఈ ప్రెస్టేజియస్ సంస్థకు అలాగే వస్తాయి. లోకో వీల్స్ కి సంబంధించి ఒక పెద్ద ఆర్డర్ ని గతంలో ప్లాంట్ సొంతం చేసుకుంది. అందులో తొలి విడతగా 51 లోకో వీల్స్ తయారీ చేసింది. లోకో వీల్స్ తయారీ కోసం 1700 కోట్ల రూపాయలతో లాల్ గంజ్ రాయబరేలీలో ప్రత్యేక యూనిట్ని కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ అప్పట్లో నెలకొల్పింది. లాల్ గంజ్ నుంచి తొలిసారిగా లేటెస్ట్ గా 51 లోకో వీల్ని భారతీయ రైల్వేస్ కి విశాఖ స్టీల్స్ ఉన్నతాధికారులు పంపించారు. ఇదే తీరున మరిన్ని విడతల ఉత్పత్తులు కూడా త్వరలోనే సరఫరా చేయనున్నారు. ఇదొక్కటే కాదు రెండవ దశ కరోనా వేళ కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ చేసిన సేవ నిరుపమానం. మెడికల్ ఆక్సిజన్ ఉత్పత్తులను నాడు తయారు చేసి ఎంతో మంది ప్రాణాలను నిలబెట్టింది. దేశానికే ఆదర్శంగా నిలిచింది. అలాంటి విశాఖ ఉక్కుని ప్రైవేటీకరించడం మానుకోవాలని అంతా కోరుతున్నారు. చూడాలి మరి కేంద్ర పెద్దల మనసు ఏ మాత్రం అయినా మారుతుందో లేదో.

# గిరిజన కమ్మర తెగ కులస్తులను ఆదుకోవాలి

## ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్లకు వినతి



పాడేరు (విజయభాను న్యూస్) :: విశాఖ ఏజెన్సీలో గిరిజన తెగ కమ్మర కుల వృత్తుల వారికి ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కి సబ్ కలెక్టర్ కు విన్నవించారు. గిరిజన కమ్మర తెగ సంక్షేమ సంఘం మంగళవారం హుకుంపేట మండల కేంద్రంలో సమావేశమై పలు సమస్యలను అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేందుకు సన్నద్ధం అయ్యారు. ఇందులో భాగంగా శుక్రవారం స్పందన కార్యక్రమం లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సబ్ కలెక్టర్ ను కలిసి వారి డిమాండ్లను విన్నవించారు. ఏజెన్సీ గిరిజన జాతికి చెందిన కమ్మర కుల వృత్తి చేసుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని ప్రతి మండల కేంద్రాలలో వారపు సంతలో పనిముట్ల అమ్మకాలకు షెడ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలలో తమ కులస్థులను కుల వృత్తుల వారికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు తాము సకాలంలో పనిముట్లు తయారు చేసి అందించినందుకు వారికి పండిన పంటలో కొంత జీతంగా ఇస్తారని అతివృష్టి అనావృష్టి వలన తమకు రావలసిన ఆదాయం పోయిందని కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలో అంతరాష్ట్ర నుండి అనేక మంది పనిముట్లు తయారు చేయడానికి వస్తున్నారని తమ కుల వృత్తుల వారికి ఆటంకం ఇబ్బంది కలగకుండా అధికారులు రాష్ట్రప్రభుత్వం ప్రజాప్రతినిధులు కాపాడి చర్యలు తీసుకోవాలని కోరారు. అనేక కుల వృత్తుల వారికి నవరత్నాలలో ఆర్థిక సాయం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నారని తమ కుల వృత్తుల వారికి నవరత్నాలలో చేర్చి ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను ప్రజాప్రతినిధులను కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వెంకటరావు ఉప అధ్యక్షుడు భాస్కర్ రావు కార్యదర్శి ప్రభాకర్ రావు గౌరవ అధ్యక్షులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల వెన్నంటే ఉండే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ



గొలుగొండ (విజయభాను న్యూస్) అట్టడుగున ఉన్న నిరుపేద బడుగు బలహీన వర్గాల కోసం లాఠీ దెబ్బలకు, ఎన్ని అరెస్టులు చేసినా అలుపెరగని పోరాటాలు చేసేది భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు, జి.గురుబాబు అన్నారు. శుక్రవారం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని గొలుగొండ మండలం జిల్లేడుపూడి గ్రామంలో పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925 సంవత్సరంలో స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారిన ప్రజలకు వ్యతిరేకంగా పరిపాలన చేసిన ప్రజల తరఫున పోరాటాలు చేసే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మనమంతా కలిసికట్టుగా ప్రజాసమస్యలపై పోరాటం చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సరివెళ్లి చిరంజీవి, మర్రి అప్పలనాయుడు జి.రాధాకృష్ణ ,పోతురాజు, గంగరాజు శాఖ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి లో అక్రమ భవన నిర్మాణాలు

- ప్రభుత్వ భూమి లీజ్ పేరు తో అక్రమ కట్టడాలు - జిరాయితీ ఐదు ఎకరాలు మాత్రమే



ప్రభుత్వ భూమిలో బోర్డు వేయించిన తహసీల్దార్ వెంకటవరప్రసాద్







అనంతగిరి (విజయభాను న్యూస్) : నాన్ షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంత జరిగితే కఠిన చర్యలు తప్పవు ని వివరాలు లోకి వెలితే మండలం లో భీం పోలు పంచాయతీ నంద కోట రెవిన్యూ లో సర్వే నెంబర్ 37జిరాయితీ భూమి పిన్నింటి వెంకటేష్ శ్వర రావు భార్య పేరు మీద కొన్నారని, దానిని అనుకున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 61లో 4ఎకరల 91సెంట్లు ప్రభుత్వ భూమి కోనేపు లక్ష్మయ్య అనే వ్యక్తి డి పట్టా ఇచ్చారు ని తన అవసరల నిమిత్తం పిన్నింటి వెంకటేష్ శ్వరావు అనే తనకు లీజ్ కు ఇవ్వడం జరిగింది ని ప్రభుత్వ భూమి లో అక్రమ భావన నిర్మాణములు జరుగుతున్నాయి ని తెలుసుకున్న అనంతగిరి మండల తాసిల్దార్ వెంకట్ వర ప్రసాద్ వెంటనే మండల సర్వే ర్ శ్రీనివాస్ ని, ఆర్.ఐ. సింహాచలం ని వి.ఆర్.ఓ నంద సచివాలయం సర్వేర్ బాలకృష్ణ, కలిసి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి అక్రమ కట్టడాలు జరుగుతున్న ప్రభుత్వ భూమి ని గుర్తించి తాసిల్దార్ కి తెలియచేయగ వెంటనే తాసిల్దార్ వరప్రసాద్ ప్రభుత్వ భూమి దగ్గర ప్రభుత్వభూమి ని బోర్డు పెట్టి సర్వేనెంబర్ 61లో 4:91సెంట్లు భూమి ని రెవిన్యూ అధికారులు స్వదినం చేసుకోవడం జరిగింది ని ఎవరు ఆక్రమించి న శిక్ష ర్వు లు ని తెలిపారు, నాన్ షెడ్యూల్ ఏరియాలో ఎవరు ప్రభుత్వ భూమి ఆక్రమించి నట్లు తెలిసిన కఠిన చర్యలు తో క్రిమినల్ కేస్ తప్పదని, ఎంతటి వారినైనా వదిలేది లేదని,తాసిల్దార్ వరప్రసాద్ తెలిపారు

# జనవరి 6 రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్

## ప్రభుత్వ నిర్లక్ష్యం వైఖరితో ఆదివాసీ మాతృభాష విద్య, జిఓ 3 రిజర్వేషన్ చట్టబద్ధత కార్యరూపం లేదు

### విద్యార్థులు ట్యూషన్ ఫిజు లు చెల్లించలేక ఉత్తీర్ణత ధ్రువపత్రాలు పొందలేని దౌర్భాగ్యస్థితి - గనులు దోపిడీ కోసమే అటవీ ప్రవేటికరణ : గిరిజన సంఘం



పాడేరు, (విజయభాను న్యూస్) గిరిజన మాతృభాష వాలంటీర్లు రెన్యూవల్ చేయాలనీ,5 వ షెడ్యూల్డ్ స్ఫూర్తికి విరుద్ధంగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు పదోన్నతులు కల్పించడాని వ్యతిరేకిస్తూ జనవరి 6 నిర్వహించే రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ ను జయప్రదం చేయాలని గిరిజనులకు గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స విజ్ఞప్తి చేశారు.పాడేరు గిరిజన సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పి.లక్కు, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి కె.ప్రభుదాస్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రాచీన ఆదివాసీ తెగల సంస్కృతి, సంప్రదాయం, ఆచారవ్యహారాలు భావితరాలకు అందించే ప్రక్రియ లో ఆదివాసీ విద్య బోధన కీలకమైందని అన్నారు. డ్రాఫ్ అవుట్ నివారణ తో ప్రధాన విద్య స్రవంతిలోకి గిరిజన చిన్నారుల ను భాగస్వామ్యం చేయాలని రాజ్యాంగం కల్పించిన రాయితీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ మాతృభాష విద్య బోధన అమలుజేస్తూ ఉన్నారని,రాష్ట్రంలో ఆగస్టులో నే విద్య సంవత్సరం ప్రారంభమైన నేటికీ 34 వేల మంది గిరిజన చిన్నర్లుకు మాతృభాష విద్య బోధన లేదని,పశ్చిమగోదావరి జిల్లాలో విద్య వాలంటీర్లు ను రెన్యూవల్ చేసిన ప్రభుత్వం మిగిలిన ఐ. టి.డి.ఏ పరిధిలో రెన్యువల్ చేయకపోవడం దారుణంగా ఉందని అన్నారు.మాతృభాష అవసరమని ఐ. టి.డి.ఏ అధికారులు ప్రతిపాదనలు పంపకపోవడంతో ఒకరిపై,మరొకరు నిందలు వేసుకోవడం సరికాదని, ఆదివాసీ మాతృభాష వికాశనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించి,తక్షణమే రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు.గిరిజన సలహా మండలి సభ్యులు నిర్లక్ష్యం తో మాతృభాష విద్య బోధన పై టి.ఏ.సి లో తీర్మానం చేయలేదని అన్నారు.5 వ షెడ్యూల్డ్ స్ఫూర్తి కి విరుద్ధంగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరుల టీచర్, ఉద్యోగుల ను పదోన్నతులపై ప్రభుత్వం నియమించడం తగదని, నూరు శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పిస్తామనే హామీలు ఇచ్చిన పాలకులకు చీమకుట్టి నట్లు లేదని,నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచకపోవడంతో పౌష్టికాహారం అందడం లేదని,అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులకు వైద్య సేవలు అందించే హైల్త్ వాలంటీర్లు కూడ ప్రభుత్వం నియమించలేదని అన్నారు. విస్తురమైన ఖనిజాలు దోపిడీ కోసమే అటవీ ప్రవేటికరణ కు కేంద్ర ప్రభుత్వం పూనుకుందాని,పీసా గ్రామసభ అనుమతి, నష్టపరిహారం, ప్రత్యామ్నాయ అడవులు పెంపుకం,పర్యావరణ అంచనా నివేదికరూపొందించలనే నిబంధనలు సవరించి అటవీ హక్కుల చట్టాన్ని నీరుగార్చే కుట్ర చేస్తున్నారని విమర్శించారు.

గిరిజన ఉద్యోగుల కు జారీ చేసిన నోటీస్ ను రద్దు చేయాలి.పెదబయులు మండలం లో గిరిజన ఉద్యోగులకు ప్రభుత్వం జారీచేసిన నోటీసును ఉప సంహరణ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

గిరిజన హక్కుల ఉద్యమం పై ప్రభుత్వం నిర్బంధ ప్రయోగించడాని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వాల్మీకి, భగత తెగలను ప్రభుత్వ వెబ్ సైట్ లో తొలగింపునకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గిరిజన ఉద్యోగులకు విద్య శాఖ నోటీస్ ఇవ్వడం, ధర్నాలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని మోమో లు జరిచేయడం ఐ. టి.డి.ఏ అధికారులు నిరంకుశ వైఖరికి నిదర్శన మని ,గిరిజన వ్యతిరేక చర్యలకు పూనుకోవడం అన్యాయమని,గిరిజనులు జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు.జనవరి 6 న జరిగే రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ కు గిరిజన ప్రజా సంఘాలు,ఉద్యోగ,ఉపాద్యాయు,మహిళా సంఘాలు, రాజకీయ పార్టీలు విజయవంతం చేయాలని కోరారు.

# గుంటసీమలో బస్సు సౌకర్యం కల్పించండి



అరకులోయ, (విజయభాను న్యూస్): నియోజక వర్గం లోని డుంబ్రిగుడ మండలం గుంటసీమ లో కరోనా కారణాలతో ఆర్టీసీ బస్సు సౌకర్యం నిలుపుదలతో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఆధ్వర్యంలో డుంబ్రిగుడ మండల కేంద్రంలో గుంటసీమ ఆటో స్టాండ్ వద్ద దుంబ్రిగుడ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కిలో జగన్నాథం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లోరి మదన్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కరోనా వైరస్ విజృంభణతో రాష్ట్ర ప్రభుత్వం లాక్‌డౌన్ విధించడంతో ఆర్టీసీ బస్సు సౌకర్యం నిలిచిపోయిందని, నాటినుండి నేటి వరకు విశాఖ మన్యంలో పాడేరు ఆర్టీసీ డిపో పరిధిలో ఆర్టీసీ బస్సు సేవలు డుంబ్రిగుడ మండలం గుంటసీమ ఆర్టిసి బస్సు నిలిచి పోవడంతో మారుమూల గిరిజన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఐతే లాక్‌డౌన్ తర్వాత తిరిగి పునరుద్ధరణ కాక పోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం అని చెబుతున్నారు కానీ పాడేరు డిపోఆర్టీసీ శాఖ ప్రభుత్వ అధికారులు బస్సు నడపకపోవడంతో మండల పరిధిలో గల ప్రజలు మండిపడుతున్నారని, వారు అన్నారు. పలు అవసరాల నిమిత్తం నిత్యం ప్రజలు మండల కేంద్రమైన డుంబ్రిగుడ పట్టణానికి రాకపోకలు కొన సాగిస్తుంటారని, రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్సు నడవడం లేదని, దీంతో తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని మారుమూల గ్రామ పంచాయతీలు రంగిలిసింగి, గుంటసీమ. గుంట గన్నెల. తుటంగి ,లై గండ .అరమ్మ .ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి ఆర్టీసీ బస్సు సౌకర్యం తక్షణమే కల్పించాలని వారు నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు .కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాచిపెంట చిన్నస్వామి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లోరి గాసి. కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ కొంతేలి చైతన్. సాకిరి తిరుపతి రావు యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ వినియోగ దారుల హక్కుల పరిరక్షణ దినోత్సవం

అనంతగిరి, (విజయభాను న్యూస్) మండలంలో ములియగూడ ప్రభుత్వ పాఠశాల అవరణం లో మండల డెప్యూటీ తాహశీల్దార్ లచ్చన్న పాత్రుడు ఆధ్వర్యంలో జాతీయ వియోగా దారుల హక్కుల పరిరక్షణ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డెప్యూటీ తాహశీల్దార్ లచ్చన్న పాత్రుడు మాట్లాడుతూ,వస్తువులు అమ్మేటప్పుడు కొనేటప్పుడు నాణ్యత,తూకం,కాలముచెల్లిన తేదీ,ని చూసి కొనుగోలు అమ్మకాలు జరపాలని లేకపోతే అనారోగ్యానికి గురి అవ్వే అవకాశాలున్నాయని అలాగే ప్రతి కొనుగోలుపై బిల్లులు తప్పకుండా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిచైతన్య స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి చంద్రరావు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహాదేవ్ వి ఆర్ ఏ రాజు,ములియగూడ వర్తకులు రాజేంద్ర ప్రసాద్ వెంకటరావు గ్రామ యూత్,మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న పాడేరు ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి



పాడేరు, (విజయభాను న్యూస్) : పాడేరులోని అంబేద్కర్ కూడలి విగ్రహం వద్ద జెండా ఊపి, కేక్ కట్ చేసి క్రిస్టమస్ వేడుకలు ఘనంగా ప్రారంభించిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి గారు మరియు ఎ.పి మెడికల్ కౌన్సిల్ సభ్యులు శ్రీ తమర్భ నర్సింగరావు గారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్మస్ పండుగకు సోదరులకు సోదరిమణులకు చిన్న పిల్లలకు అందరికీ క్రిస్మస్ ముందుగా శుభాకాంక్షలు చెప్పారు ప్రతి ఒక్కరూ ఆనంద భాష్పాలతో హాయిగా క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని హ్యాపీ హ్యాపీ క్రిస్మస్ అని పెద్దపెద్ద నినాదాలు చేశారు సుఖ సంతోషాలతో హాయిగా జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి నాయకులు రవి ప్రసాద్, పాస్టర్ తిమోతి, రవి, చిరంజీవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్లకు క్రిస్మస్ కేక్‌ల పంపిణీ



మాట్లాడుతున్న శివప్రసాద్

కొయ్యూరు, (విజయభాను న్యూస్) : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా అరకు ఎంపి గొడ్డేటి మాధవి ఆదేశాల మేరకు నేను సైతం చారిటబుల్ పౌండేషన్ వ్యవస్థాపకులు శివ ప్రసాద్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్‌లను కొయ్యూరు మండలానికి చెందిన 33 పంచాయతీలకు చెందిన సుమారు 80 మంది పాస్టర్ సోదరులకు కాకరపాడు గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ అందరి ఎడల జాలి, దయ, కరుణ, ప్రేమ, క్షమ గుణం కలిగి ఉండటమే నిజమైన క్రిస్మస్ అని ప్రతీ ఒక్కరూ కలిసిమెలిసి సోదరభావంతో ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా పాస్టర్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు.

ఈ కార్యక్రమంలో పౌండేషన్ డైరెక్టర్లు పంచాడ శ్రీరామ్మూర్తి, కొరుప్రోలు పృద్వీరాజ్, సభ్యులు సురేష్, పట్నాయక్, బిఎస్ఎన్ఎల్ అడ్వయిజరీ కమిటీ సభ్యులు కిరణ్ పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి సహకరించాలి


## జివియంసి 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : వార్డు అభివృద్ధికి సహకరించాలని జీవీఎంసీ 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు జీవీఎంసీ కమీషనర్ లక్ష్మి షా ను అభ్యర్థించారు.శుక్రవారం వార్డు పర్యటనకు వచ్చిన లక్ష్మి షా,ఇతర జీవీఎంసీ అధికారులతో కలిసి కందుల నాగరాజు వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో సమస్యలను కమిషనేర్ కు వివరించారు. ఏడుగుడులు ప్రాంతంలో మురికివాడలను అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. చలువతోటలో ఖాళీ స్థలంలో వార్డు ప్రజలందరికీ ఉపయోగపడేలా కమ్యూనిటీ హాల్ నిర్మించాలని,తారకరామారావు కాలనీ,బీంనగర్ నేరెళ్ళకోనేరు ప్రాంతాల్లో డ్రైనేజీలు అభివృద్ధి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన లక్ష్మి షా మాట్లాడుతూ వార్డులో మౌలిక సదుపాయాలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మొదటిసారి వార్డు పర్యటనకు వచ్చిన కమీషనర్ లక్ష్మి షా ను కార్పొరేటర్ కందుల నాగరాజు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్, కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కందుల కేదారనాథ్, కందుల బద్రీనాథ్,స్థానిక నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు చర్చలు ముస్తాబు



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : క్రిస్మస్ వేడుకలకు క్రీస్తు ప్రార్థన మందిరాలు ముస్తాబవుతున్నాయి. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్క రించుకొని చర్చలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. విద్యుత్ అలంకరణ తో చర్చలు కళకళలాడుతున్నాయి. క్రైస్తవ సోదరులు ఇల్లును, చర్చలను క్రిస్మస్ ట్రీ తో అలంకరించారు. మండలంలోని దేవరాపల్లి, కాశీపురం,సీతంపేట, ఎం అలమండ, బి. కింతాడ,తిమిరాం, వాకపల్లి గ్రామాల్లో చర్చలు ఇప్పటికే క్రిస్మస్ వేడుకలకు సిద్ధమయ్యాయి. ఆయా చర్చలలో శనివారం క్రిస్మస్ పండుగ నుంచి జనవరి ఒకటో తేదీ వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవ సోదరులు ఏసుక్రీస్తు ప్రత్యేక గీతాలతో గ్రామాలలో సందడి చేస్తున్నారు.

# డిఎస్‌టి నిపుణుడు గీతం సందర్శన



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డు మాజీ కార్యదర్శి, ఇండో అమెరికా సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ తయాల్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని శుక్రవారం సందర్శించారు. విజ్ఞాన శాస్త్ర రంగంలో ప్రస్తుత పరిశోధనల ప్రగతిని, కేంద్ర సంస్థల సహకారాన్ని గీతం పరిశోధకులు, వివిధ కళాశాలల డీన్‌లతో జరిగిన సమావేశంలో ఆయన వివరించారు. విశ్వవిద్యాలయాల ప్రగతికి పరిశోధనల అవసరాన్ని ఆయన తెలియ పరిచారు. ఈ సందర్భంగా గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పరిశోధనలను ప్రోత్సహించడానికి గీతం విశ్వవిద్యాలయం అమలు చేస్తున్న వివిధ పథకాలను వెల్లడించారు.

రానున్న సంవత్సరాలలో గీతం పరిశోధనా ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. కార్యక్రమంలో గీతం రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ విభాగం డైరక్టర్ డాక్టర్ రాజా ఫణీ పప్పు, డిప్యూటీ డైరక్టర్ వి.గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న శ్రీలంక ప్రధాని రాజపక్సే



తిరుమల (విజయభాను న్యూస్) : శ్రీలంక ప్రధాని మహింద రాజపక్సే కుటుంబ సమేతంగా శుక్రవారం ఉదయం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం తిరుమలలోని శ్రీకృష్ణ విశ్రాంతి గృహం వద్దకు ఆయనకు ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, టీటీడీ ఏఈవో ఎవీ ధర్మారెడ్డి, తదితరులు స్వాగతం పలికారు. అంతకముందు రేణిగుంట విమానాశ్రయంలో మహింద రాజపక్సేకు సాదర స్వాగతం లభించింది. విమనాశ్రయంలో వారిని భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా నృత్య ప్రదర్శనలతో విద్యార్థులు స్వాగతం పలికారు.

# సీఎంఆర్ రాకతో నర్సీపట్నంలో ముందుగానే పండుగ వాతావరణం

## ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే గణేష్, సినీ తార ప్రగ్య జైస్వాల్, మావూరి వెంకటరమణ



నర్సీపట్నం (విజయభాను న్యూస్) : : రాష్ట్ర వ్యాప్తంగా సి ఎం ఆర్ షాపింగ్ మాల్స్ లో 16 వ షాప్ ను నర్సీపట్నం లో ప్రారంభించారు. సినీ హీరోయిన్ ప్రగ్య జైస్వాల్, స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, మున్సిపల్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి,మాజీ ఎమ్మెల్సీ సూర్యనా రాయణ, రాజు మాల్ ను ప్రారంభిం చారు. జువెలరీ, టెక్స్టైల్ విభాగాలను జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మకాలు ప్రారంభించారు.





మొదటి కొనుగోలుదారు ప్రముఖ వ్యాపారి నారాయణరావు చేశారు.గ్రామీణ ప్రజలకు మరింత చేరువలో మాల్ అందించేందుకు కృషి చేసిన యజమాని మావూరి వెంకటరమణను ఆమె అభినందించారు. భవిష్యత్తులో ఈ వ్యాపారం మరింత విస్తరించాలని ఆమె కోరారు. ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ ఇంతవరకు సీఎంఆర్ లో షాపింగ్ చేసేందుకు విశాఖ వరకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం ఈ ప్రాంత ప్రజలకు ఆ సమస్య తీరిందన్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మాల్ యజమాని మావూరి వెంకటరమణ మాట్లాడుతూ ఇంతవరకు విశాఖలో సీఎంఆర్ షాపింగ్ మాల్ లో షాపింగ్ చేసేందుకు ఇక్కడి ప్రజలు చాలా ఇబ్బందులు పడే వారన్నా రు. ఆ సమస్య లేకుండా నాణ్యమైన వస్తువులను నర్సీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ఇక్కడ మాల్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారా యణ రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత వాసులకు అణుగుణంగా వ్యాపారాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుడబండి ఆదిలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ గొలుసు నరసింహ మూర్తి, తమరాన అప్పలనాయుడు, ప్రముఖ వైఎస్ఆర్ సీపీ నాయకులు జి యన్ ఆర్, స్థానిక వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.




# వార్డులో ఆక్రమణలు తొలగించండి

*- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ*



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : 32వ వార్డులో ఉన్న ఆక్రమణలు తొలగించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ పట్టణ ప్రణాళిక అధికారులును ఆదేశించారు. శుక్రవారం ఆయన 4వ జోన్ 32వ వార్డు పరిధిలోని నేరేలగోనేరు, ఏడుగుళ్ళు, చలువతోట, తారకరాము నగర్, భీమ నగర్, యల్లపువాని కోలని, తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులో ఉన్న ఆక్రమణలు తొలగించాలని, గ్రీన్ బెల్టులలో శుభ్రం చేయాలని, వార్డులో యూజర్ చార్జీల వసూలు వేగవంతం చేయాలని, భూగర్భ డ్రైనేజి కోరకు తీసిన గోయ్యల్ను పనిపూర్తి అయిన వెంటనే పూడ్చాలని, తడి-పొడి మరియు ప్రమాదకరమైన చెత్తపై ప్రజలకు అవగాహన పెంచి, చెత్తను రోడ్డు ప్రక్కన, వీదులలోను, బహిరంగ ప్రదేశాలలో ప్రజలు వేయకుండా చూడాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. యల్లపువని కోలనీలో కాలువలు సరిగా శుభ్రం చేయడం లేదని, కాలువలో పూడిక ఎక్కువగా ఉందని శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే శుభ్రపరచాలని ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ కమిషనర్ కు వార్డులో ఉన్న సమస్యలైన నేరేల్లకగోనేరు వద్ద ఉన్న ఖాళీస్థలం ను ఉపయోగంలోనికి తీసుకురావాలని, సిపిఐ(ఎం) ఆఫీసు ప్రక్కన ఉన్న రహదారి వాడుకలోని లేనందున వెంటనే అక్కడ ఒక కమ్యునిటీ హాలు నిర్మించాలని, ఏడుగుళ్ళు వద్ద ఉన్న పాకలు తీసివేసి, అక్కడ వున్న వారికి వాంబే కోలనీ నిర్మించాలని, చలువ తోటలో ఉన్న ఖాళీ స్థలంలో కమ్యునిటీ హాలు నిర్మించాలని, తారకరామ కాలనీలో ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించాలని, వాడుకలో లేని ఒరియా స్కూలు స్థానంలో కమ్యునిటీ హాలు నిర్మాణం, భీమ నగర్లో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని తొలగించి దాని స్థానంలో కమ్యునిటీ హాలు నిర్మాణం, నేరెళ్ళ కోనేరులో ఉన్న సచివాలయాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మార్పు చేపట్టాలని కోరగా కమిషనర్ ప్రతి అంశం వార్డు అభివృద్ధి పథకంలో పొందుపరచాలని అవి అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ బి.వి.రమణ, కార్యనిర్వాహక ఇంజినీరు రత్నాల రాజు, ఎఎంఒహెచ్ డాక్టర్ కిషోర్, టిపిఒ ఝాన్సి, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు, సహాయక ఇంజినీర్లు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# వితంతువులకు చీరలు పంపిణీ చేసిన కె కె.రాజు




కంచరపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డు కప్పరాడ, పెద్ద కొత్తూరు మధర్ థేరిస్సా విగ్రహం వద్ద మాజీ కార్పొరేటర్ కోళ్లబత్తుల వెంగలరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త ,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా కె.కె రాజు చేతుల మీదుగా వితంతువు లకు చీరలు మరియు వార్డు బూత్ కన్వీనర్లుకు, దుస్తులు పంపిణీ చేశారు. అంతకు ముందు గ్రామంలో ఉన్న అంబెద్కర్,బాబు జగజీవన్ రావు,మదర్ ధెరిసా విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,47వార్డు కార్పొరేటర్ కామేశ్వరి,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,రమణ, సుకుమార్,గురువోజి,లక్ష్మణ్, కృపారావు,చందురెడ్డి,కనకరాజు,నరసింగ్,సాయి,దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూలో స్కూల్స్ విధానం అమలుకు అధ్యయనం

## ఐఐటి సంచాలకులు ఆచార్య రామ్‌గోపాల్ సహా 9 సభ్యులతో హైపవర్ కమిటీ ఏర్పాటు

## మూడు నెలల కాల వ్యవధితో నివేదిక అందించనున్న కమిటీ

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) :

అకడమిక్ సెనేట్ ఆమోదంతో రానన్న విద్యా సంవత్సరం నుంచి అమలు ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ విశ్వవిద్యా లయాల తరహాలో స్కూల్స్ కాన్సెప్ట్‌ని ప్రవేశ పెట్టనున్నారు. దీనిపై ఇటీవల నిర్వహించిన వర్సిటీ పాలక మండలి సమావేశంలో అధికారులు చర్చించారు. పాలక మండలి సూచనలతో ఏయూలో స్కూల్స్ విధానం ప్రవేశ పెట్టడానికి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయడానికి 9 మంది సభ్యులతో హైపవర్ కమిటీని నియమించారు. ఈ కమిటీ మూడు నెలల కాలంలో తమ నివేదికను అందిస్తుంది. కమిటీ అందించిన నివేదిక ఆధారంగా తరుపరి కార్యాచరణ రూపొందిస్తారు.

**హైపవర్ కమిటీ సభ్యులు....**

అధ్యయనానికి నియమించిన హైపవర్ కమిటీ చైర్మన్‌గా ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షులు ఆచార్య కె.రామ మోహన రావు వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా ఐఐటి ఢిల్లీ సంచాలకులు ఆచార్య వి.రామ్ గోపాల్, ఐఐటి ముంబాయి ఆచార్యులు(ఎన్ఐటిఐటి పూర్వ సంచాలకులు) ఆచార్య కరుణ జైన్, ఐఐఎం విశాఖపట్నం సంచాలకులు ఆచార్య ఎం.చంద్రశేఖర్, యునివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ డీన్ ఆచార్య బి.రాజ శేఖర్, ఏయూ సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ సంచాలకులు ఆచార్య కె.నిరంజన్, ఏయూ దూరవిద్య సంచాలకులు ఆచార్య కె.విశ్వేస్వర రావు, విశాఖ స్టీల్‌ప్లాంట్



జిఎం(హెచ్ఆర్) డాక్టర్ ఓ.ఆర్.ఎం రావులు సభ్యులుగా, ఏయూ అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. వీరు మూడు నెలల కాలంలో అధ్యయనం చేసి తమ నివేదికను విశ్వవిద్యాలయానికి అందిస్తారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానం 2020లో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలను మల్టీ డిసిప్లేనర్ టీచింగ్,రీసెర్చ్ యూనివర్సిటీలుగా మార్పుచేసి నేటి ప్రపంచీకరణ పోటీని తట్టుకునే విధంగా విద్యార్థులను విషయపరిజ్ఞానంతోపాటు, అవసరమైన నైపుణ్యాలను అందిస్తూ, ఉపాది అవకాశాలను మెరుగు పరచే దిశగా విద్యా కార్య కలాపాలు రూపొందించడం జరిగింది. తద్వారా సంపూర్ణమైన విద్యను చేరువ చేసే దిశగా పనిచేయడం సాధ్యపడుతుంది. దీనిని సాకారం చేసే దిశగా ఆంధ్రవిశ్వవిద్యాలయం చర్యలు ప్రారంభించింది. దేశీయంగా, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ విశ్వవిద్యాలయాలు ఇప్పటికే స్కూల్ విధానాన్ని అమలు చేస్తున్నాయి. భారత్‌లో ఇప్పటికే ఐఐటి,జాతీయ విద్యా సంస్థలు ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయి. ఇదే తరహాలో రాష్ట్రంలో తొలిసారిగా ఆంధ్రవిశ్వవిద్యాలయం స్కూల్స్ కాన్సెప్ట్‌తో ముందుకు వెళ్లనుంది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com